# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 241 | బుధవారం 13 మార్చి 2024 | పేజీలు : 8 | వెల : 5/-


Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# సౌర విద్యుత్‌పై రైతుల ఆసక్తి

## 20 వేల మంది రైతులకు లబ్ది



- సౌర విద్యుత్ వినియోగం పెంచేందుకు ఇప్పటికే పీఎం సూర్యఘర్ యోజనను తీసుకువచ్చిన కేంద్రం
- ఈ పథకంలో కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయం
- తెలంగాణలో వ్యవసాయానికి కూడా సౌర విద్యుత్ వినియోగించుకునేలా మరో పథకానికి శ్రీకారం
- ఈ ఏడాది తెలంగాణలో ప్రయోగాత్మకంగా 20 వేల వ్యవసాయ మోటార్లకు సౌర విద్యుత్ ఏర్పాటుకు రాయతీ
- ఉత్తర తెలంగాణలో 38 ప్రాంతాల్లో ఇప్పటికే 5 వేల మంది రైతులు సోలార్ యూనిట్ల ఏర్పాటుకు ఆసక్తి




-3లో

*కేంద్రం తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. సౌర విద్యుత్ వినియోగం పెంచేందుకు ఇప్పటికే పీఎం సూర్యఘర్ యోజనను తీసుకువచ్చిన కేంద్రం ఈ పథకంలో కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ పథకానికి ఇటీవలే రూ.74 వేల కోట్లు కేటాయించింది. ఇక తాజాగా తెలంగాణలో వ్యవసాయానికి కూడా సౌర విద్యుత్ వినియోగించుకునేలా మరో పథకానికి శ్రీకారం చుట్టింది. పథకం పాతదే అయినా.. తెలంగాణలో దీని ద్వారా 20 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చేందుకు ముందుకు వచ్చింది. వ్యవసాయానికి సోలార్ పవర్ అందించేందుకే కేంద్రం పీఎం కుసుమ్ యోజన పథకం అమలు చేస్తోంది.*



# తాను ఎవరికీ తలవంచే వాడిని కాదు

- తనను ఎవరూ అవమానించలేదు
- యాదాద్రిలో ఫోటో చూసి తనకు అవమానం జరిగిందని కొంత మంది భావించారు
- తాను డిప్యూటీ సీఎంగా రాష్ట్రాన్ని శాసిస్తున్నా
- ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక వంటి మూడు శాఖలతో ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నా
- యాదాద్రి వివాదంపై స్పందించిన భట్టి విక్రమార్క..

హైదరాబాద్

యాదాద్రి వివాదంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. యాదాద్రి ఆలయంలో తాను కావాలనే చిన్నపీట మీద కూర్చున్నానని తెలిపారు. దేవుడిపై భక్తి భావంతోనే అలా చేశానని పేర్కొన్నారు. ఒక్క ఫోటోతో సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు ట్రోల్ చేస్తున్నారని అన్నారు. తనను ఎవరూ అవమానించలేదని, దీన్ని అందరూ అర్థం చేసుకోవాలని కోరుతున్నట్లు చెప్పారు. బంజారాహిల్స్‌లో నిర్వహించిన సింగరేణి అతిథిగృహ శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ -మిగతా3లో

# తెల్ల రేషన్ కార్డులకు అమోదం



- ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు
- పార్టీలకు అతీతంగా పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు
- మొదటి విడతలో 22,500 కోట్ల రూపాయలతో 4,50,000 ఇండ్లు
- వంద రోజుల్లో ఇరిగేషన్‌పై విచారణ జరిపించాలని క్యాబినెట్‌లో నిర్ణయం.
- 16 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు..

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం నాడు క్యాబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు సీఎం రేవంత్, మంత్రులు అమోదం తెలిపారు. ఈ భేటికి సంబంధించిన వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి , శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ మీడియాకు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించే పథకాలపై కేబినెట్ చర్చించారు. ఇందులో భాగంగా కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ -మిగతా3లో



## దేశాన్ని విభజించేందుకే బీజేపీ సీఏఏని తెచ్చింది

- సీఏఏను తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం
- లోక్ సభ ఎన్నికల్లో లబ్ధి కోసమే అని కమల్ మండిపాటు
- దేశాన్ని విభజించే వాళ్లకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని వ్యాఖ్య



## అలా జరిగితే.. నేను రాజీనామా చేస్తాను!

- అస్సాం రాష్ట్రంలో సీఏఏ అమలుపై వ్యతిరేకంగా నిరసనలు
- ఎన్ఆర్‌సీ జాబితాలో నమోదు చేసుకోనివారికి ఒక్కరికైనా కేంద్రం తీసుకువచ్చిన సీఏఏ కింద పౌరసత్వం కల్పిస్తే.. తన సీఎం పదవి రాజీనామ చేస్తా
- సీఏఏ అనేది కొత్త చట్టం కాదు
- గతంలో కూడా ఇలాంటి చట్టం ఉంది
- పారదర్శంగా ప్రజలు నమోదు చేసుకునేందుకు పోర్టల్ కూడా అందుబాటులోకి తెచ్చాం
- అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ

# ముఖ్యమంత్రి మాట్లాడే భాష ఇదేనా?



- 'ముఖ్యమంత్రిని ఆరు గ్యారంటీలు, కరెంటు మాయమైంది..
- రైతుబంధు అంటే చెప్పుతో కొడతం అంటున్నరు..
- తెలంగాణ రాష్ట్రానికి, సమాజానికి ఇదో గౌరవమా?
- దయచేసి ప్రజలు ఆలోచించాలి
- కరీంనగర్ గడ్డ నుంచి యావత్ తెలంగాణ ప్రజానీకానికి నేను పిలుపు
- కరెంటు, నీళ్లెందుకు మాయమైతున్నయంటే..
- పండవొట్టి తొక్కుత, పేగులు మెడల వేసుకుంట అంటున్నడు సీఎం: కేసీఆర్
- నేను మాట్లాడినా.. ఉద్యమంలో మాట్లాడాను
- తెలంగాణను వ్యతిరేకించినోళ్లను దద్దమ్మలు, సన్నాసులు అన్నాను

కరీంనగర్

ముఖ్యమంత్రిని ఆరు గ్యారంటీలు, కరెంటు మాయమైంది.. నీళ్లెందుకు మాయమైతున్నయ్ అంటే.. ఆయన నేను పండవొట్టి తొక్కుత.. పేగులు మెడల వేసుకుంట.. పెండ మోకానికి రాసు కుంట.. చీరుత.. సంపుత.. మానవ బాంబునైత.. మట్టిబాంబునైత అని మాట్లాడుతున్నడు. ఇంత అసహనమా..? అంటూ బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు మండిపడ్డారు. కరీంనగర్ కదనభేరిలో బీఆర్ఎస్ అధినేత పాల్గొన్నారు. 'తెలంగాణ ఆశలు అడియాసలై దిక్కుతోచని స్థితిలో, భయంకరమైన కరువు కాటలతో కరెంటు కోతలతో.. ఆత్మహత్యలకు, వలసలకు ఆలవాలమైన తెలంగాణ.. ఇగ ఎక్కడైతది తెలంగాణ.. దశ దిశ లేకుండా అన్నమో రామచంద్ర అని అలమటించాం. ఆ రోజు ఎవరికీ విశ్వాసం లేదు. తెలంగాణ అనే మాటనే అసెంబ్లీలో మాట్లాడవద్దనే -మిగతా3లో

# అలా జరిగితే.. నేను రాజీనామా చేస్తాను!

**దిస్పూర్:** వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) అమలు చేస్తూ విధివిధానాలను కేంద్ర ప్రభుత్వం నోటీఫై చేసిన విషయం తెలిసిందే. అయితే లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్నవేళ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సీఏఏను అమలు చేస్తూ మళ్లీ తెరపైకి తీసుకురావటాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శలు చేస్తున్నాయి. అస్సాం రాష్ట్రంలో కూడా సీఏఏ అమలుపై వ్యతిరేకంగా నిరసనలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్వ ?స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజెన్స్(ఎన్ఆర్‌సీ) జాబితాలో నమోదు చేసుకోనివారికి ఒక్కరికైనా కేంద్రం తీసుకువచ్చిన సీఏఏ కింద పౌరసత్వం కల్పిస్తే.. తన సీఎం పదవి రాజీనామ చేస్తామని తెలిపారు. 'నేను అస్సాం పుత్రుడను. ఒక్క వ్యక్తి అయినా ఎన్ఆర్‌సీలో



నమోదు కాకుండా సీఏఏ ద్వారా పౌరసత్వం పొందితే మొదట నేనే నా పదవికి రాజీనామా చేస్తా. సీఏఏ అనేది కొత్త చట్టం కాదు. గతంలో కూడా ఇలాంటి చట్టం ఉంది. పారదర్శంగా ప్రజలు నమోదు చేసుకునేందుకు పోర్టల్ కూడా అందుబాటులోకి తెచ్చాం. అయినా ప్రజలు విధుల్లో నిరసన తెలపటంలో అర్థం లేదు. ఈ చట్టం సరైందో? కాదో? అని విషయాన్ని.. సమాచారంతో కూడిన పోర్టల్ తెలియజేస్తుంది' అని శివసాగరల్‌లోని ఓ కార్యక్రమంలో సీఎం హిమంత అన్నారు.

సీఏఏ అమలుపై నిరసన తెలుపుతున్న పలు సంఘాలపై పోలీసుల నోటీసులు పంపారు. అయినప్పటికీ నిరసనలు ఆపకపోతే చట్టపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. 16 పార్టీల యునైటెట్ అపోజిషన్ పోరం అస్సాం( యూఓఎఫ్ఏ) సీఏఏ అమలుపై నిరసన చేపడతామని ప్రకటన విడదల చేసిన విషయం తెలిసిందే.

# హర్యానా సీఎంగా నయాబ్ సింగ్ సైనీ ప్రమాణం

చంఢీగఢ్: హర్యానా నూతన ముఖ్యమంత్రిగా నయాబ్ సింగ్ సైని ప్రమాణం చేశారు. గవర్నర్ బండారు దత్తాత్రేయ.. నయాబ్ సింగ్‌తో కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. నయాబ్ సింగ్ సైని.. కురుక్షేత్ర నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మిత్రపక్షం జేజేపీతో విభేదాల నేపథ్యంలో మనోహర్‌లాల్ కట్టర్ హర్యానా రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. జేజేపీ-బీజేపీల మధ్య పొత్తు తెగిపోవడంతో మనోహర్ లాల్ ఖట్టర్ సీఎం పదవికి రాజీనామా చేయటంతో నూతన ప్రభుత్వం ఏర్పాటు అనివార్యమైంది. అయితే ఖట్టర్ మళ్లీ బాధ్యతలు స్వీకరిస్తారని అంతా భావించగా.. అనూహ్యంగా నాయబ్ సింగ్ సైనీ పేరు తెరపైకి వచ్చింది. ప్రస్తుతం ఆయన హర్యానా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగానే కొనసాగుతున్నారు. అంతేకాదు కురుక్షేత్ర పార్లమెంటు సభ్యుడు(ఎంపీ) కూడా.

**నాయబ్ సింగ్ సైనీ ప్రస్థానం..**

ఓబీసీ కమ్యూనిటీకి చెందిన నాయబ్ సింగ్ సైనీ గత ఏడాది బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులయ్యారు. సైనీకి సంఘ్ కార్యకాలాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. 1996లో ఆయన బీజేపీలో చేరారు. ఆ తర్వాత 2002లో అంబాలా బీజేపీ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2005లో ఆయన బీజేపీ అంబాలా యువమోర్చా జిల్లా



అధ్యక్షుడయ్యారు. తరువాత బీజేపీ హర్యానా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2012లో అంబాలా జిల్లా అధ్యక్షునిగా నాయబ్ సింగ్ సైనీ నియమితులయ్యారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో నారాయణగఢ్ నుంచి గెలిచి హర్యానా అసెంబ్లీకి చేరుకున్నారు. 2016లో ఖట్టర్ నేతృత్వంలోని హర్యానా ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో నాయబ్ సింగ్ సైనీ కురుక్షేత్ర ఎంపీగా ఎన్నికయ్యారు. 2023లో హర్యానా బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఇప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు.

# 250 మంది పోలీసుల బందోబస్తు మధ్య గ్యాంగ్‌స్టర్ల పెళ్లి..

**న్యూఢిల్లీ:** గ్యాంగ్‌స్టర్ సందీప్ అలియాస్ కాలా జాతేడి, మహిళా క్రిమినల్ అనురాధ చౌదరి అలియాస్ 'మేడమ్ మింజ్'ల వివాహం మంగళవారం ఢిల్లీఓ జరిగింది. ద్వారకా సెక్టార్-3లోని సంతోష్ గార్డెన్, బాంక్వెట్ హాల్ వీరి పెళ్లి వేదికగా మారింది.. సందీప్ తరఫు న్యాయవాది రూ.51వేలు చెల్లించి ఈ హాల్‌ను బుక్ చేశాడు. ఈ వివాహానికి సందీప్ కుటుంబం 150 మంది అతిథులను ఆహ్వానించాడు. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న ఓ గ్యాంగ్‌స్టర్, బెయిల్‌పై ఉన్న ఓ మహిళా క్రిమినల్‌కు వివాహం నేపథ్యంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఢిల్లీ పోలీసులు వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించారు. గ్యాంగ్‌స్టర్‌కు ఉన్న నేర చరిత్ర, కేసులను దృష్టిలో పెట్టుకొని గ్యాంగ్‌వార్ జరిగే అవకాశం, లేదా కస్టడీ నుంచి నిందితుడు తప్పించుకునేందుకు తావివ్వకుండా ఢిల్లీ పోలీసులు పకడ్బందీ ఏర్పాటు చేశారు.



ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్, స్పెషల్ స్టాఫ్, క్రైమ్ బ్రాంచ్‌ల బృందాలు రంగంలోకి దిగాయి. డ్రోన్లు, సీసీటీవీ కెమెరాలు, మెటల్ డిటెక్టర్లు, సాయుధ బలగాల మోహరించారు. 250 మందికి పైగా పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. వేదిక ప్రవేశం వద్ద రెండు డోర్‌ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్‌లను ఏర్పాటు చేశామని, వివాహానికి హాజరైన ప్రతి ఒక్కరూ దాని గుండా వెళ్లాల్సి ఉంటుందని ఢిల్లీ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. కాగా హరియాణాలోని సోనిపట్‌కు చెందిన సందీప్ ఒకప్పుడు అతని తలపై రూ. 7 లక్షల రివార్డుతో వాంటెడ్ క్రిమినల్. తీహార్ జైల్లోఉ న్న సందీప్.. పెళ్లి కోసం ఢిల్లీ కోర్టు ఆరు గంటల పెరోల్ ఇచ్చింది. ఇక 'రివాల్వర్ రాణి' గా పేరొందిన అనురాధ చౌదరి అనేక కేసుల్లో నిందితురాలిగా ఉంది. ప్రస్తుతం ఆమె బెయిల్‌పై ఉన్నారు. నాలుగేళ్లుగా వీరిద్దరూ ప్రేమలో ఉన్నారు.. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌కు సందీప్ అత్యంత సన్నిహితుడు. ఇతడిపై దోపిడీ, హత్య, హత్యాయత్నం వంటి కేసులున్నాయి.

## కాంగ్రెస్‌పై మండిపడ్డ మహారాష్ట్ర సీఎం.. కారణం ఇదే..



2024 ఎన్నికల తర్వాత బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తుందని ఎంపీ 'అనంత్ కుమార్ హెగ్డే' చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా విమర్శిస్తోంది. ఈ విమర్శలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి 'ఏక్‌నాథ్ షిండే' మండిపడ్డారు. అనంత్ కుమార్ హెగ్డే చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే.. న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ.. బీజేపీపై విరుచుకుపడ్డారు. బీఆర్ అంబేద్కర్‌పై బీజేపీకి నమ్మకం ఉంటే రాజ్యంపై వ్యాఖ్యానించిన వ్యక్తిని పార్టీ నుంచి తరిమికొట్టాలి. ఇలాంటి విషయాలపైన మోడీ మౌనంగా ఉంటారు, మరోవైపు రాజ్యాంగాన్ని పరిరక్షించడం గురించి చెబుతుంటారని ఖర్గే అన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని పూర్తిగా ఆమోదించకపోవడం దురదృష్టకరం. ఒక వైపు, రాజ్యాంగాన్ని ఎప్పటికీ మార్చబోమని ప్రధాని చెబుతారు. మరోవైపు, సవరించడానికి మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరమని చెబుతుంటారని అన్నారు. ఖర్గే చేసిన వ్యాఖ్యలపై ఏక్‌నాథ్ షిండే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో దేశ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్, ఇండియా కూటమి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అత్యున్నత స్థానాన్ని కలిగి ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమాజంలోని అట్టడుగు వర్గాలకు, ఇతర వెనుకబడిన తరగతులకు న్యాయం జరిగేలా చూస్తారు. గత ఐదేళ్లపాటు మోదీ దేశంలో 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందించారని షిండే వ్యాఖ్యానించారు.

# ఎన్నికల్లో గెలవడం మా లక్ష్యం కాదు

ఎన్నికల్లో గెలవడం కంటే దేశ నిర్మాణమే ప్రధాన లక్ష్యం. ఆ దిశగానే మా ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపడుతోంది. కొంతమంది అనుకుంటున్నట్లు.. ఎన్నికల్లో గెలవడానికి ఇదంతా చేస్తున్నామనేది వాస్తవం కాదని గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన బహిరంగ కార్యక్రమంలో 'నరేంద్ర మోదీ' స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సుమారు రూ.85, 000 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. పది కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించిన సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. కొందరు ఎన్నికల్లో గెలవడానికి మాత్రమే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారు. మేము మాత్రం దేశాన్ని నిర్మించే లక్ష్యంలో భాగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. గత తరాలు అనుభవించిన బాధలు నేటి యువతకు కలగకుండా చూడటానికి మేము కట్టుబడి ఉన్నామని, ఇది మోదీ హామీ అని ప్రధాని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రైల్వే రంగం తీవ్రంగా నష్టపోయింది. ఎందుకంటే ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు అభివృద్ధి కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఇది జరిగిందని మోదీ ప్రస్తావించారు. నేను నా జీవితాన్ని రైల్వే ట్రాక్‌లపై ప్రారంభించాను, కాబట్టి మన రైల్వేలు ఇంతకు ముందు ఎంత అధ్వాన్నంగా ఉండేవో నాకు తెలుసని ఆయన అన్నారు. రైల్వేల అభివృద్ధికి ప్రభుత్వ నిధులను వినియోగించాలనే లక్ష్యంతో కేంద్ర బడ్జెట్‌లో రైల్వే బడ్జెట్‌ను



విలీనం చేయాలని నిర్ణయించినట్లు మోదీ వివరించారు. నేను స్పెషల్ రైల్వే బడ్జెట్‌ను నిలిపివేసాను, దానిని కేంద్ర బడ్జెట్‌లో చేర్చాను, తద్వారా రైల్వే అభివృద్ధికి ప్రభుత్వ డబ్బును ఉపయోగించవచ్చని ఆయన చెప్పారు. రేల్వే అభివృద్ధి చెందుతోంది అని చెప్పడంలో భాగంగానే నేడు అహ్మదాబాద్ నుంచి 10 హైస్పీడ్ వందే భారత్ ట్రైన్లను ప్రారంభించారు. ఈ రోజు కొత్తగా ప్రారంభమైన వందే భారత్ రైళ్లు "అహ్మదాబాద్-ముంబై సెంట్రల్, సికింద్రాబాద్-విశాఖపట్నం, మైసూరు- క్టర్ ఎంజీఆర్ సెంట్రల్ (చెన్నై), పాట్నా-లక్నో, న్యూ జల్పాయిగురి-పాట్నా, పూరీ-విశాఖపట్నం, లక్నో-డెహ్రాడూన్, కలబురగి-సర్ ఎం విశ్వేశ్వరయ్య టెర్మినల్ బెంగళూరు, రాంచీ-వారణాసి, ఖజురహో- ఢిల్లీ (నిజాముద్దీన్)" మధ్య నడుస్తాయి.

## 23 ఏళ్లలో తొలిసారి.. కుప్పకూలిన తేజస్ ఎయిర్‌క్రాఫ్ట్

**జైపూర్:** రాజస్థాన్‌లో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్?కు చెందిన తేజస్ ఎయిర్‌క్రాఫ్ట్ కుప్పకూలింది. శిక్షణ సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. జైసల్మేర్‌లోని ఓ స్టూడెంట్ హాస్టల్ భవనం వద్ద తేజస్ ఎయిర్‌క్రాఫ్ట్ శకలాలు పడ్డాయి. దీంతో ఆ ప్రదేశంలో భారీ స్థాయిలో మంటలు వ్యాపించాయి. జెట్ కూలకముందే పారాచూట్‌తో దూకడంతో పైలెట్ సురక్షితంగా బయటపడ్డారు. ఈ విషయాన్ని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ 'ఎక్స్' (ట్విటర్)లో పేర్కొంది. ఈ ఘటనపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. అయితే తేజస్ సింగిల్ సీటర్ ఫైటర్ జట్ 23 ఏళ్ల చరిత్రలో కూలిపోవడం ఇదే తొలిసారి. 2001లో తేజస్ ఎయిర్‌క్రాఫ్ట్



సేవలు ప్రారంభమైన తర్వాత ఇలాంటి ప్రమాదం చోటుచేసుకోవటం ఇప్పటి వరకు జరగలేదని అని అధికారులు తెలిపారు.

## దేశాన్ని విభజించేందుకే బీజేపీ సీఏఏని తెచ్చింది



పౌరసత్వ సవరణ చట్టాన్ని అమల్లోకి తీసుకురావడంపై కేంద్ర ప్రభుత్వం మీద సినీ నటుడు, మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎం) పార్టీ చీఫ్ కమల్ హాసన్ నిప్పులు చెరిగారు. దేశాన్ని విభజించేందుకే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఎన్నికల ముందు ప్రజలను విభజించి, భారతదేశ సామరస్యాన్ని నాశనం చేయడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. రాబోయే ఎన్నికల్లో విజయం సాధించాలనే తపనతో.. ఎన్నికల సందర్భంగా సీసీఏను హడావుడిగా తెచ్చింది" అని ఆయన చెప్పారు. ముస్లింలు రంజాన్ మాసం తొలి రోజును జరుపుకుంటున్న రోజే సీఏఏకు చెందిన చెడు వార్తను వారు వినాల్సి వచ్చిందని కమల్ ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్థాన్, బాంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల్లో అణచివేతకు గురైన మైనార్టీ ప్రజల కోసమే ఈ చట్టాన్ని తీసుకొస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చెపుతోందని... అలాంటప్పుడు ఈ జాబితాలో శ్రీలంకలోని తమిళులను ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. మన దేశాన్ని మతం, కులం, ప్రాంతం ఆధారంగా చీల్చాలనుకునే వారికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

ఈ చట్టం రాజ్యాంగ చెల్లుబాటును సుప్రీంకోర్టు నిర్ణయిస్తుంది కాబట్టి.. నోటిఫికేషన్‌ని విడుదల చేసిన సమయం మరింత సందేహాస్పదంగా ఉందని కమల్ హాసన్ అనుమానం వ్యక్తం చేశారు. ఈ చట్టం అణగారిన మతపరమైన మైనారిటీలను రక్షించడానికి ఉద్దేశించినట్లైతే.. ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న శ్రీలంక తమిళులను సీఏఏ పరిధిలోకి ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా రాష్ట్ర శాసనసభలో తీర్మానాలు ఆమోదించడంలో.. ఇతర రాష్ట్రాల కంటే తమిళనాడు ముందంజలో ఉందని అన్నారు. ఈ చట్టంపై ఇన్నాళ్లు నిర్లక్ష్యం వహించిన కేంద్ర ప్రభుత్వం.. సరిగ్గా రంజాన్ నెల ప్రారంభానికి ఒక రోజు ముందు దీనిని అమల్లోకి తెచ్చిందని.. ముస్లిం సోదరులకు చేదువార్తను అందించిందని మండిపడ్డారు. తన ఎంఎన్ఎం పార్టీ సీఏఏని వ్యతిరేకించిందని, సుప్రీంకోర్టులో దీనిని సవాలు చేసిన మొదటి వ్యక్తి తానేనని కమల్ హాసన్ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ముందే హడావుడిగా ఈ చట్టాన్ని అమలు చేయడం.. బీజేపీ దుర్బుద్ధికి నిదర్శమని కమల్ హాసన్ తూర్పారపట్టారు. కేంద్ర ప్రభుత్వం వాస్తవికతను విస్మరించడం ఖండించదగిన విషయమని.. మనమంతా కలిసికట్టుగా కేంద్రానికి వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. మతం, భాష, కులాల ఆధారంగా మన పౌరులను విభజించడానికి ప్రయత్నించే వారికి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఉద్ఘాటించారు.

## నేను మళ్లీ గెలిస్తే'.. ఫస్ట్ చేసేవి అవే: ట్రంప్



**వాషింగ్టన్:** ఈసారి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే తాను తొలుత చేసే పనులేంటో దేశ మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. 2021లో వాషింగ్టన్ క్యాపిటల్ హిల్ భవనంపై దాడి ఘటనలో అరెస్టయి జైళ్లలో ఉన్నవారిని వెంటనే విడుదల చేస్తానని, మెక్సికోతో సరిహద్దును మూసేసి అక్రమ వలసదారులకు అడ్డకట్ట వేస్తామని తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో ట్రంప్ తాజాగా ఒక పోస్టు పెట్టారు. 2020లో జరిగిన అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెలువడ్డ తర్వాత జో బైడెన్ గెలుపు అక్రమమని ట్రంప్ ఒక ప్రసంగం చేశారు. దీంతో రెచ్చిపోయిన ఆయన మద్దతుదారులు 2021, జనవరి 6న వాషింగ్టన్‌లోని చారిత్రాత్మక క్యాపిటల్ హిల్ భవనంపై దాడి చేశారు. ఈ కేసులో వందల మంది అరెస్టయి జైళ్లలో శిక్ష అనుభవిస్తున్నారు. క్యాపిటల్ హిల్ తిరుగుబాటు కేసులో అధ్యక్షునికి రాజ్యాంగ రక్షణ ఉంటుందా లేదా అనే కేసులో ట్రంప్‌పై వచ్చే ఏప్రిల్ 25న అమెరికా సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించనుంది. ఈ తీర్పుపైనే ట్రంప్‌నకు రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టే అర్హత ఉందా లేదా అనేది తేలిపోనుంది. కాగా, ఈ ఏడాది నవంబర్ 5న అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో ట్రంప్, ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ మళ్లీ తలపడనున్నారు. అధ్యక్ష అభ్యర్థిని నిర్ణయించే రిపబ్లికన్ ప్రైమరీల్లో ట్రంప్ ఇప్పటికే ఘన విజయం సాధించారు.

## అరుణాచల్ ప్రదేశ్..
## చైనాకు భారత్ స్ట్రాంగ్ కౌంటర్



**న్యూఢిల్లీ:** అరుణాచల్‌ప్రదేశ్‌లో ఇటీవల ప్రధాని మోదీ చేసిన పర్యటనపై చైనా ప్రకటనను భారత్ ఖండించింది. ప్రధాని పర్యటనపై చైనా విదేశాంగశాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ చేసిన వ్యాఖ్యలు వాస్తవ దూరమైనవని, అరుణాచల్ ప్రదేశ్ ఎల్లప్పుడూ భారత్‌లో భాగమేనని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మంగళవారం స్పష్టం చేశారు. 'అరుణాచల్ ప్రదేశ్‌పై చైనా ఉన్నతాధికారి వెన్‌బిన్ చేసిన వ్యాఖ్యలను మేం ఖండిస్తున్నాం. భారత్‌లోని మిగిలిన రాష్ట్రాల్లో పర్యటించినట్లుగానే మా నాయకులు అరుణాచల్‌ప్రదేశ్‌లోనూ పర్యటిస్తారు' అని జైస్వాల్ తెలిపారు. కాగా, మార్చి 9వ తేదీన ప్రధాని మోదీ అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా అత్యంత ఎత్తైన ప్రదేశంలో నిర్మించిన ప్రపంచంలోనే అతి పొడవైన సేలా టన్నెల్‌తో పాటు ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు. ఈ పర్యటనపై మార్చ్ 11న చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మాట్లాడుతూ దక్షిణ టిబెట్‌లోని జాంగాన్(అరుణాచల్ ప్రదేశ్) తమ దేశంలో భాగమని, అరుణాచల్‌ప్రదేశ్ అనే రాష్ట్రాన్ని తాము గుర్తించడం లేదని వ్యాఖ్యానించడం భారత్ ఆగ్రహానికి కారణమైంది.

## ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రచారం




పౌరసత్వ సవరణ చట్టం అమలుపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి 'మమతా బెనర్జీ' తీవ్రంగా విమర్శించారు. ఇది బీజేపీ ప్రభుత్వం ప్రకటించిన 'లూడో మూవ్' అని ఆరోపించారు. దేశంలో అశాంతిని సృష్టించడానికి ప్రయత్నిస్తున్న చర్య అని మండిపడ్డారు. బెంగాల్‌లోని హబ్రాలో జరిగిన అడ్మినిస్ట్రేటివ్ సమావేశంలో మమతా బెనర్జీ మాట్లాడుతూ.. పౌరసత్వ హక్కులను హరించేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. సీఏఏ చట్టబద్ధతపై తనకు అనుమానం ఉందని, దీనిపై ఎలాంటి క్లారిటీ లేదని, ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రచారమని వ్యాఖ్యానించారు. సీఏఏ మీకు హక్కులు కల్పిస్తుందని బీజేపీ నేతలు అంటున్నారు. కానీ మీరు పౌరసత్వం కోసం అప్లై చేసుకున్న మరుక్షణం అక్రమ వలసదారులుగా మారి మీ హక్కులను కోల్పోతారు. దయచేసి దరఖాస్తు చేసే ముందు ఆలోచించండి అని మమతా బెనర్జీ అన్నారు. సీఏఏ బెంగాల్‌లో జరగడానికి నేను అనుమతించను. మతం ఆధారంగా పౌరసత్వం గురించి మీరు ఎప్పుడైనా విన్నారా? బెంగాల్‌ను విభజించడానికి ఇది బీజేపీ మరో గేమ్ అని మమతా వెల్లడించారు. మనమంతా భారత పౌరులమేనని నొక్కి చెప్పారు. ప్రజలను రెచ్చగొట్టడానికే ఈ నోటిఫికేషన్ ఇచ్చారని ఆరోపించారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ అజెండా ఒక్కటే

-మొదటి పేజీ తరువాయి


సర్కార్ చేయని పని మోదీ చేసి చూపించాడు. ఆర్టికల్ 370 రద్దు చేసిన ఘనత మోదీ... కాంగ్రెస్ పార్టీ దానిని రాజకీయం మాత్రమే చేసింది. మోదీ సర్కార్ చేసి చూపించింది. ట్రిపుల్ తలాక్ తీసివేసిన వ్యక్తి మోదీ. మహిళ రిజర్వేషన్ కల్పించారు. సీఏఏ నిర్ణయం కూడా మోదీ సర్కార్ చేసింది. కాంగ్రెస్ పార్టీ చేయని పనిని మోదీ సర్కార్ చేసి చూపించింది. సీఏఏని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. మీ చేతిలో మెక్ ఇన్ ఇండియా ఫోన్ ఉంది.దీని ఘనత మోదీది. కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు వేరు ఎజెండా ఒక్కటే, మజ్లిస్ ఎజెండా లో మిగితా పార్టీలు నడుస్తాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం మొత్తం కుటుంబ పార్టీలే... అవినీతి పార్టీలే ఈ మూడు. రాష్ట్ర ముఖ్యమంత్రిని అడుగుతున్న కాంగ్రెస్ హయాంలో ఎన్నో కుంభకోణాలు జరిగాయి.

రూ. 12లక్షల కోట్ల అవినీతి చేసింది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ అభివృద్ధి మోదీ తోనే సాధ్యం.ప్రపంచంలో అత్యంత ఆదరణ పొందిన వ్యక్తి మోదీ. మోదీ జీవితం మొత్తం ప్రజల కోసమే పోరాటం చేస్తున్నాడు. మోదీ విరామం లేకుండా పని చేస్తున్నాడు..రాహుల్ బాబా విశ్రాంతి కోసం విదేశాలకు వెళతాడు. సీఎం రేవంత్రెడ్డిని అడుగుతున్న గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ రూ. 2 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. ఒక్క తెలంగాణకు మోదీ రూ. 2 లక్షల కోట్లకు పైగా ఖర్చు పెట్టారు. సర్జికల్ స్ట్రైక్ చేసి ఉగ్రవాదుల భరతం పట్టాడు మోదీ. ఇండియా అలయన్స్, బీఆర్ఎస్ ఎన్ని ప్రయత్నాలు చేసినా బీజేపీ గెలుపును ఆపలేరు. 400 స్థానాల్లో 12 కంటే ఎక్కువ స్థానాలు తెలంగాణ నుండి ఉండాలి' అని అమిత్ షా అన్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా ప్రశ్నకు సమాధానం చెప్పాలి... కాంగ్రెస్ పార్టీ కుంభకోణాల పార్టీ కాదని ఆయన చెప్పగలడా? అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సవాల్ చేశారు. ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రేవంత్ రెడ్డికి దమ్ముంటే తాము చెప్పేది అబద్దమని చెప్పాలన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడకు వెళ్లినా మోదీ నామస్మరణే వినిపిస్తోందన్నారు. 400 ఎంపీ సీట్లు గెలిచి మోదీకి కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల ఉత్సాహం చూస్తుంటే మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయంగా కనిపిస్తోందన్నారు. తెలంగాణలో బీజేపీ 12కు పైగా లోక్ సభ స్థానాలు గెలుచుకోవాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన తర్వాత ప్రొటెం స్పీకర్గా మజ్లిస్ పార్టీ నేతను చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మజ్లిస్ అజెండానే అనుసరిస్తాయని విమర్శించారు. ఈ మూడు పార్టీలు కూడా కుటుంబ పార్టీలే అన్నారు. బీజేపీ 400కు పైగా లోక్ సభ స్థానాలు గెలిచి నరేంద్ర మోదీ మరోసారి ప్రధాని కావాలని ఆకాంక్షించారు.

బోఫోర్స్ నుంచి 2 జీ స్కామ్ వరకు కాంగ్రెస్ అన్నింటా



అవినీతికి పాల్పడిందని జాబితాను చదివారు. కాంగ్రెస్ హయాంలో రూ.12 లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ఇక, మియాపూర్ భూములు, ఔటర్ రింగ్ రోడ్డు, కాళేశ్వరం ప్రాజెక్టు ఇలా తెలంగాణలో బీఆర్ఎస్ అవినీతికి పాల్పడిందన్నారు. కానీ నరేంద్ర మోదీ 23 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా, ప్రధానిగా ఉన్నప్పటికీ అవినీతి మచ్చ లేదన్నారు. ఓబీసీ, దళితులకు న్యాయం చేసే పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు. బీజేపీని గెలిపిస్తే నిజాం పాలన ఆనవాళు లేకుండా చేస్తామన్నారు.

బీఆర్ఎస్ అంటే భారతీయ భ్రష్టాచార్ సమితి అని ఎద్దేవా చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో బీఆర్ఎస్ అవినీతికి పాల్పడిందన్నారు. బీఆర్ఎస్ నేతలు లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక అయోధ్య రామమందిరం నిర్మించామని, ఆర్టికల్ 370ని రద్దు చేసి జమ్మూ కశ్మీర్ ప్రజలకు న్యాయం చేశామన్నారు. సీఏఏ ఏ మతానికీ వ్యతిరేకం కాదని గుర్తించాలన్నారు. సీఏఏ విషయంలో రాహుల్ గాంధీ, మజ్లిస్, ప్రతిపక్ష పార్టీలు అబద్దాలు ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు.

### రాహుల్ గాంధీ ఇటలీలో సేద తీరుతుంటారని ఎద్దేవా

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాను కాంగ్రెస్ అవినీతి జాబితాను పంపిస్తానని... కాంగ్రెస్ అవినీతిపై సమాధానం చెప్పాక ఆయన బీజేపీపై విమర్శలు చేయాలని బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. శనివారం బీజేపీ తెలంగాణ సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు అని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో లోక్ సభ షెడ్యూల్ రానుందన్నారు. తెలంగాణకు మోదీ ప్రభుత్వం రూ.10వేల కోట్ల సాయం చేసిందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో 12 స్థానాలు గెలవడం ఖాయమన్నారు.

### మూడు పార్టీలు ఒక్కటే

కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీ... మూడూ ఒక్కటేనని విమర్శించారు. మూడు పార్టీల జెండా, అజెండా ఒక్కటే అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మజ్లిస్ చేతిలో కీలుబొమ్మలు అని ధ్వజమెత్తారు. ఈ మూడు పార్టీలు కలిసే తెలంగాణలో పని చేస్తున్నాయన్నారు. మోదీని, బీజేపీని ఓడించడమే వారి లక్ష్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మూడు పార్టీలు కుటుంబ పార్టీలే అన్నారు. తాము అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లను ఎత్తివేస్తామన్నారు. తెలంగాణలో ముస్లిం రిజర్వేషన్ల రద్దు ఖాయమన్నారు.

### ఆ మూడు అవినీతి పార్టీలు

బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని అమిత్ షా విమర్శలు గుప్పించారు. మోదీ మాత్రం ఎలాంటి అవినీతి లేని పాలన అందిస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలపై వేలకోట్ల రూపాయల అవినీతి ఆరోపణలు ఉన్నాయన్నారు. అందుకే దేశ ప్రజలు మరోసారి ప్రధానిగా మోదీనే కోరుకుంటున్నట్లు చెప్పారు. రైతులు, ఉద్యోగులు, కూలీలు... ఇలా ఎవరి వద్దకు వెళ్లినా మోదీ.. మోదీ అంటున్నారని పేర్కొన్నారు. మరోసారి మోదీ గెలిస్తే భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని జోస్యం చెప్పారు.

అయోధ్యలో మనం భవ్యరామమందిరం నిర్మించుకున్నామన్నారు. పదేళ్లలో ప్రధాని మోదీ స్థిరమైన, అవినీతికి తావులేని పాలనను అందించారన్నారు. పదేళ్లలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు, మహిళలకు 33 రిజర్వేషన్ అమలు ఇలా ఎన్నో చేశామన్నారు. సీఏఏను అమలులోకి తీసుకు వచ్చామని, కానీ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు నాగరికత లేదని, ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీపై అమిత్ షా విమర్శలు గుప్పించారు. ప్రతి మూడు నెలలకు 45 రోజులు రాహుల్ గాంధీ సెలవు తీసుకుంటారని ఎద్దేవా చేశారు. సేద తీరేందుకు ఇటలీకి వెళతారన్నారు.

పాకిస్థాన్ నుంచి చొరబాట్లను తిప్పికొట్టింది మోదీ ప్రభుత్వమే అన్నారు. పాక్‌పై సర్జికల్ స్ట్రైక్ చేసి ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామన్నారు. ఉగ్రవాదాన్ని, నక్సలిజాన్ని మోదీ అంతం చేశారని పేర్కొన్నారు. 2047 నాటికి భారత్ విశ్వగురువుగా నిలుస్తుందన్నారు. 23 ఏళ్ళలో ప్రధాని మోదీ ఒక్కరోజు కూడా సెలవు తీసుకోలేదని వెల్లడించారు. ముఖ్యమంత్రిగా, ప్రధానిగా మోదీ ఒక్క రూపాయి అవినీతికి పాల్పడలేదన్నారు.

### పాతబస్తీ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న అమిత్ షా, మాధవీలత

కేంద్ర హోంశాఖ మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా, హైదరాబాద్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత మంగళవారం పాతబస్తీలోని భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో అమిత్ షా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమిత్ షా పర్యటన నేపథ్యంలో చార్మినార్ పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. అమిత్ షా, మాధవీలతలకు ఆలయ పూజారులు వేదమంత్రాలతో ఆహ్వానం పలికారు. అమిత్ షా అంతకుముందు బీజేపీ సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో, ఆ తర్వాత ఎల్బీ స్టేడియంలో బీజేపీ బహిరంగ సభలో పాల్గొన్నారు.

# తెల్ల రేషన్ కార్డులకు అమోదం

-మొదటి పేజీ తరువాయి

ఇళ్ల కోసం రూ.22,500 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపింది. మహిళలకు వడ్డీ లేని రుణ పథకం పునరుద్ధరణ, కాళేశ్వరంపై జ్యుడీషియల్ విచారణ, రైతు భరోసా పతకం మార్పు చేర్పులపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఉద్యోగుల పెండింగ్ డీఏలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. నారాయణపేట-కొండగల్ ఎత్తిపోతల ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. ఇక ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మిలో నెలకు 2,500 చొప్పున మహిళలకు ఆర్థిక సాయం అందించడంపై కేబినెట్‌లో చర్చించినట్లు సమాచారం. అలాగే కాలేశ్వరం ప్రాజెక్టు న్యాయవిచారణకు కమిటీకి ఆమోదం తెలిపింది. విచారణ కమిటీ ఛైర్మన్‌గా జస్టిస్ పినాకిని చంద్రబోస్‌ను నియమించింది. అలాగే విద్యుత్ కొనుగోళ్లపై మరో కమిటీ ఏర్పాటు చేయగా, కమిటీ ఛైర్మన్‌గా జస్టిస్ నరసింహారెడ్డిని నియమించింది. తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు కొత్త కార్పొరేషన్‌లను ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో ముదిరాజ్, యాదవ, మున్నూరు కాపు, పద్మశాలి, మేరు కార్పొరేషన్లు ఉన్నాయి. ఈబీసీలకు రెడ్డి కార్పొరేషన్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ మహిళా రైతు బజార్లు ఏర్పాటు కానున్నాయి. అలాగే 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలపై కసరత్తుకు నిర్ణయం తీసుకుంది కేబినెట్. ఇవే కాకుండా మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది కేబినెట్.

కీలక నిర్ణయాలివే...

ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు

పార్టీలకు అతీతంగా పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు

మొదటి విడతలో 22,500 కోట్ల రూపాయలతో 4,50,000 ఇండ్లు



తెల్ల రేషన్ కార్డులకు అమోదం

కొత్తగా 14 బీసీ కులాలకు కార్పొరేషన్ల ఏర్పాటు

మహిళ సంఘాలు చేసిన వస్తువుల బ్రాండింగ్ కోసం చుట్టూ 30 ఎకరాల స్థలం

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఇరిగేషన్ అవకతవకలపై విచారణ కోసం జస్టిస్ పినాకిని చంద్ర ఘోష్‌తో కమిటీ

వంద రోజుల్లో ఇరిగేషన్‌పై విచారణ జరిపించాలని క్యాబినెట్‌లో నిర్ణయం.

16 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు ముదిరాజ్, యాదవ కుర్మ, లింగాయత్, పద్మశాలి, పెరక, బలిజ, రెడ్డి, వైశ్య, మాదిగ, మాదిగ ఉపకులాల, మాల, మాల ఉపకులాలు, ఏకలవ్య, బంజారా, ఆదివాసీల కోసం ప్రత్యేక కార్పొరేషన్ల ఏర్పాటు గీత కార్మికుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు 2008 డీఎస్సీ అభ్యర్థులకు మినిమం పే స్కేల్ ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయం. వేసవిలో తాగునీటి కోసం ఇబ్బంది లేకుండా జాగ్రత్త తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళా సాధికారత కోసం 15 అంశాలతో ప్రత్యేక కార్యక్రమం కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తెలిపారు. కేబినెట్ భేటీ అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీడియాతో ఏమన్నారంటే..

"ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులందరం ఒక టీమ్‌గా పని చేస్తున్నాం. మేము ఎన్నికల కోసం నిర్ణయాలు తీసుకోవడం లేదు. ప్రజల కోసం నిర్ణయాలు తీసుకుంటున్నాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపే చెప్పినవి చేస్తున్నాం. బావబామ్మర్దులు(కేటీఆర్, హరీశ్‌రావులని ఉద్దేశించి) జాగ్రత్తగా మాట్లాడాలి. ఇకనైనా బీఆర్ఎస్ నేతలు ప్రతిపక్ష పాత్ర పోషించాలి. గులాబీ నేతలు రోజూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఊరుకోం. వారు మాట్లాడకపోతే మేము ఆర్థిక క్రమశిక్షణతో ఉంటాం. మాజీ సీఎం కేసీఆర్ లక్ష అబద్ధాలు చెప్పాడు" అని మంత్రి కోమటి రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సౌర విద్యుత్‌పై రైతుల ఆసక్తి

**హైదరాబాద్** కేంద్రం తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. సౌర విద్యుత్ వినియోగం పెంచేందుకు ఇప్పటికే పీఎం సూర్యఘర్ యోజనను తీసుకువచ్చిన కేంద్రం ఈ పథకంలో కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ పథకానికి ఇటీవలే రూ.74 వేల కోట్లు కేటాయించింది. ఇక తాజాగా తెలంగాణలో వ్యవసాయానికి కూడా సౌర విద్యుత్ వినియోగించుకునేలా మరో పథకానికి శ్రీకారం చుట్టింది. పథకం పాతదే అయినా.. తెలంగాణలో దీని ద్వారా 20 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చేందుకు ముందుకు వచ్చింది. వ్యవసాయానికి సోలార్ పవర్ అందించేందుకే కేంద్రం పీఎం కుసుమ్ యోజన పథకం అమలు చేస్తోంది. ఈ ఏడాది తెలంగాణలో ప్రయోగాత్మకంగా 20 వేల వ్యవసాయ మోటార్లకు సౌర విద్యుత్ ఏర్పాటుకు రాయతీ కల్పిస్తామని కేంద్రం తెలిపింది.తెలంగాణలో 29 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటికి రోజుకు 10 కోట్ల యూనిట్లకుపైగా విద్యుత్‌ను డిస్కంలు సరఫరా చేస్తున్నాయి. దీనిని తగ్గించి సౌర విద్యుత్‌ను పెంచేందుకు కేంద్రం ప్రయోగాత్మకంగా పీఎం కుసుమ్ అమలుకు ముందుకు వచ్చింది.పీఎం కుసుమ్ పథకంలో కాంపొనెంట్ సి విభాగం కింద ఒక్కో బోరుకు 5 కిలోవాట్ల సామర్థ్యంతో సౌర ఫలకలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకు అయ్యే వ్యయంలో రైతులకు 30 శాతం రాయితీ ఇస్తామని కేంద్రం తెలిపింది. ఇప్పటికే బోర్ల వద్ద సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకున్న వారికి కూడా ఈ పథకం వర్తింపజేస్తారు. 30 శాతం రాయితీ ఇస్తారు. వీటి నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను లైన్‌కు అనుసంధానించి నెట్ మీటర్ ఏర్పాటు చేస్తారు. బోరుకు ఉపయోగించిన విద్యుత్ యూనిట్లను తీసివేసి మిగతా మొత్తానికి యూనిట్‌కు రూ.3.13 చొప్పున రైతులకు తిరిగి చెల్లిస్తుంది.బోరు మోటార్ వద్ద ఏర్పాటు చేసుకునే 5 కిలోవాట్ల సోలార్ విద్యుత్ యూనిట్‌కు రూ.2.5 లక్షల వరకు ఖర్చువుతుంది. ఇందులో 30 శాతం అంటే రూ.75 వేల వరకు కేంద్రం రాయితీ ఇస్తుంది. మిగతా రూ.1.75 లక్షలను రైతులు భరించాల్సి ఉంటుంది. రైతులను సోలార్‌వైపు మళ్లించేందుకు రాష్ట్రం కూడా కొంత రాయితీ ఇవ్వాలని కేంద్రం సూచించింది. రాష్ట్రం 20 శాతం రాయితీ ఇస్తే మొత్తంగా 50 శాతం సబ్సిడీ వస్తే రైతులు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుంది..తెలంగాణలో ప్రస్తుతం వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కరెంటు ఇస్తోంది. ఈ నేపథ్యంలో రైతులు సోలార్ పవర్‌కు ఖర్చు పెట్టడానికి ముందుకే వచ్చే అవకాశం తక్కువ. అయితే ఆసక్తి, ఆర్థిక స్థోమత ఉన్నవారు ముందుకు వస్తే వారిని ప్రోత్సహించాలని కేంద్రం భావిస్తోంది.

## తాను ఎవరికీ తలవంచే వాడిని కాదు

-మొదటి పేజీ తరువాయి



సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యాదాద్రి ఘటనపై వివరణ ఇచ్చారు. యాదాద్రిలో ఫోటో చూసి తనకు అవమానం జరిగిందని కొంత మంది భావించారని.. తనను ఎవరూ అవమానించలేదన్నారు. తాను ఎవరికీ తలవంచే వాడిని కాదని తెలిపారు. తాను డిప్యూటీ సీఎంగా రాష్ట్రాన్ని శాసిస్తున్నానని, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక వంటి మూడు శాఖలతో ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నానని తెలిపారు. ఎవరో పక్కన కూర్చోబెడితే కూర్చునే వాడిని కాదన్నారు. ఆత్మగౌరవాన్ని చంపుకునే మనస్తత్వం తనది కాదని స్పష్టం చేశారు. అయితే యాదాద్రిలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సీఎం దంపతులు, ఉత్తమ్, కోమటిరెడ్డి బెంచ్‌పై కూర్చోగా డిప్యూటీ సీఎం భట్టి స్టూల్‌పై కూర్చున్నారు. దీంతో బీఆర్ఎస్ నేతలు సహా ఇతర పార్టీల నేతలంగా భట్టిని అవమానించారని కాంగ్రెస్ పార్టీపై మండిపడిన విషయం తెలిసిందే.

## ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీ ఖాన్ పేర్లను ఖరారు చేస్తూ కేబినెట్ తీర్మానం

హైకోర్టు ఆదేశాలతో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల అభ్యర్థుల పేర్లపై మరోసారి తీర్మానం

ఈ రెండు పేర్లను తిరిగి గవర్నర్ ఆమోదానికి పంపనున్న ప్రభుత్వం

రేవంత్ రెడ్డి కేబినెట్లో కోదండరాంకు చోటు?



ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీ ఖాన్ పేర్లను ఖరారు చేస్తూ తెలంగాణ కేబినెట్ మంగళవారం తీర్మానం చేసింది. హైకోర్టు ఆదేశాలతో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల అభ్యర్థుల పేర్లను మరోసారి తీర్మానం చేసింది. ఈ రెండు పేర్లను తిరిగి గవర్నర్ ఆమోదం కోసం పంపించనున్నారు. కాగా, కోదండరాంకు కేబినెట్లో చోటు దక్కవచ్చునని ప్రచారం సాగుతోంది. ఇటీవల గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో రేవంత్ ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. అంతకుముందు ప్రభుత్వం సిఫార్సు చేసిన దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పేర్లను తిరస్కరించే అధికారం గవర్నర్‌కు లేదని, అభ్యంతరం ఉంటే రాష్ట్ర మంత్రి వర్గానికి తిప్పి పంపాలని పేర్కొంది. ఈ క్రమంలో మళ్లీ కొత్తగా ఎమ్మెల్సీల నియామకం చేపట్టాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మరోసారి ఎమ్మెల్సీలను ఖరారు చేస్తూ కేబినెట్ తీర్మానం చేసింది.

## కఠిన ఆంక్షలతో పరీక్షలు నిర్వహించాలి

-మొదటి పేజీ తరువాయి

ఆఫ్ చేయించే ఆలోచనలో అధికారులు ఉన్నారు. ఇన్విజిలేటర్లు, స్క్వాడ్, సిబ్బంది, విద్యార్థులు ఎవరికీ ఫోన్లు అందుబాటులో లేకుండా చూడనున్నారు. పరీక్ష కేంద్రం నుంచి ప్రశ్నాపత్రాలు బయటకు వెళ్లకుండా, మాస్ కాపీయింగ్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోనున్నారు. ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి.

## ముఖ్యమంత్రి మాట్లాడే భాష ఇదేనా?

-మొదటి పేజీ తరువాయి

ఆంక్షలు' ఉండేవని గుర్తు చేశారు. 'ఆ రోజు నాకున్న పదవులన్నీ విసిరివాళ్ల మొఖానపడేసి తెలంగాణ కచ్చితంగా నిలబడాలి.. కలబడాలి.. సొంత రాష్ట్రం కావాలి.. సొంత రాష్ట్రమైతే తప్ప దిక్కులేదని.. ఒక్కడిగా.. సైన్యంగా.. పిడికెడు మందితో జై తెలంగాణ అని బయలుదేరినం. హైదరాబాద్‌లో చర్చోపచర్చలు. ప్రజల్లోకి వెళ్లాలి.. ప్రజాగర్జన కావాలి. బ్రహ్మాండమైన చైతన్యవంతులైన ప్రజలున్న జిల్లా కరీంనగర్ జిల్లా. ఇది పోరాటాల గడ్డ. ఇక్కడి నుంచే ప్రారంభించాలని చెప్పి ఇదే ఎస్సారార్ కళాశాల మైదానంలో.. ఇదే రాత్రి సమయంలో మే 17న 48 డిగ్రీల ఎండ. అయినా తెలంగాణ ఉద్యమం కోసం ఊపిరిలూదాలని వస్తే ఆ నాడు వస్తే తెలంగాణ జెండాను ఆకాశమంత ఎత్తు ఎత్తిన గడ్డ ఈ గడ్డ. ఈ కరీంనగర్ గడ్డ మట్టినే బొట్టుగా పెట్టుకొని.. పిడికిలెత్తి కార్యాచరణ చెప్పి ఉద్యమం కోసం బయలుదేరిన. ఆ తర్వాత కథంతా మీకు తెలుసు. ముందుండి మీరే నన్ను నడిపించారు. కానీ, కాంగ్రెస్ పార్టీ ఎటువంటి పార్టీ. మాతోని నువ్వు గెలిచినవ్ కేసీఆర్.. నీ లెక్కేది.. బిషాద్ ఏంది అని మాట్లాడితే ఆ నాడు కేంద్రమంత్రి పదవి, ఎంపీ పదవి నేలకేసి కొట్టి రార నా కొడకా కరీంనగర్‌కు అని మళ్లీ ఇక్కడికి వచ్చిన. ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారో.. ఎన్ని మాయోపాయాలు చేశారో.. మొత్తం రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని గింగిరాలు కొట్టిందే నాకంటే మీకే తెలుసు. బ్రహ్మాండంగా మరోసారి ఇది పదునైన కరీంనగర్ గడ్డ బిడ్డ.. తెలంగాణ అడ్డ అనే పద్ధతిలో 2.50లక్షల మెజారిటీతో నన్ను గెలిపించి మరోసారి తెలంగాణ చైతన్యాన్ని చాటింది ఈ గడ్డ' అన్నారు. 'పరిణామాలు జరుగుతుంటయ్. మనం తెలంగాణ సాధించినం. మంచి చేసినం. కొన్ని సందర్భాల్లో అత్యాశకో.. దురాశకో.. మరోరకంగా ప్రజలు మోసపోతరు. మొన్న కూడా మోసపోయి కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. ఈ రోజు వందరోజుల్లోనే ఏం జరిగిందో ప్రజలు మీందరికీ తెలుసు. ఏం మాట్లాడుతున్నరంటే.. మేం ఎక్కువ ఇస్తం. ఆరు చందమామలు పెడుతం.. ఏడు సూర్యులు పెడుతం అని మాట్లాడిండ్రు. రైతుబంధు రూ.15వేలు వేస్తం.. కల్యాణలక్ష్మికి తులం బంగారం కలిపిస్తం అన్నరు. ఇవాళ నోటికి మొక్కాలి. 420 హామీలు ఇచ్చి బయలుదేరారు. ఇవాళ ఏం మాట్లాడుతున్నరు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడుతం అని ఓ మంత్రి మాట్లాడుతున్నడు. నేను చెప్పిన బిడ్డా.. రైతుల చెప్పులు చాలా బందబస్తుగా ఉంటయ్. వాళ్లు అదే పనికి ఎత్తుకుంటే మీ గతి అని చెప్పిన. రైతుల చెప్పులు బందబస్తుగా ఉండయా..? మంత్రిగా ఉన్న వ్యక్తి రైతుబంధు అడిగితే చెప్పుతో కొడుతం అంటున్నడు. ఇంకెవడో సన్నాసి ఇంకోటి అంటడు' మండిపడ్డారు.

### ముఖ్యమంత్రి మాట్లాడే భాష ఇదేనా?

'ముఖ్యమంత్రిని ఆరు గ్యారంటీలు, కరెంటు మాయమైంది.. నీళ్లెందుకు మాయమైతున్నయ్ అంటే.. ఆయన నేను పండవెట్టి తొక్కుత.. పేగులు మెడల వేసుకుంట.. పెండ మొకానికి రాసుకుంట.. చీరుత.. సంపుత.. మానవ బాంబునైత.. మట్టిబాంబునైత అని మాట్లాడుతున్నడు. ఇంత అసహనమా..? ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన భాషనా? పద్ధతా? తెలంగాణ రాష్ట్రానికి, సమాజానికి ఇదో గౌరవమా? దయచేసి ప్రజలు ఆలోచించాలి. కరీంనగర్ గడ్డ నుంచి యావత్ తెలంగాణ ప్రజానీకానికి నేను పిలుపునిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి మానవబాంబు అయితమని మాట్లాడవచ్చునా ? మాకు మాట్లాడరాదా? తిట్టాలంటే తిట్లు తక్కువ ఉన్నయా? ఇవాళ గియాళకు మొదలుపెడితే రేపు గియాళ వరకు మాట్లాడొచ్చు. నేను మాట్లాడినా.. ఉద్యమంలో మాట్లాడాను. తెలంగాణను వ్యతిరేకించినోళ్లను దద్దమ్మలు, సన్నాసులు అన్నాను. సమైక్యవాదం.. సమగ్ర అభివృద్ధి అంటే.. సన్నాసున్నాలారా ఏదిరా అని మాట్లాడిన. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పదేళ్లలో ఒక్కరోజు, సందర్భంలో దురుసుమాటలు విన్నరా? నేను చెప్పే మాటలపై ఆలోచించాలి. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాం. బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకున్నాం' అన్నారు.

## సంపాదకీయం

# ఎంఎన్‌సిలకు యుద్ధం సెగ!

ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చిందంట ఇదేనేమో! ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే ప్రస్తుతం మధ్య ప్రాచ్యంలో హమాస్‌కు ఇజ్రాయెల్‌కు మధ్య యుద్ధం జరుగుతున్న విషయం తెలిసిందే. దీంతో ముస్లిం దేశాలన్నీ కలిసి పాశ్చాత్య దేశాల వస్తువులను కొనుగోలు చేయరాదని నిర్ణయించాయి. దీని ప్రభావంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అతిపెద్ద బహుళ జాతి సంస్థలపై పడింది. అమ్మకాలు భారీగా తగ్గిపోయాయి. దీంతో పలు దేశాల్లో ఉద్యోగాల్లో కోత విధించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ఏడాది అక్టోబర్ 7వ తేదీన హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్‌పై దాడి చేసి సుమారు 1,200 మందిని చంపి.. 250 మందిని కిడ్నాప్ చేసి తమ వెంట తీసుకువెళ్లిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య యుద్ధం తీవ్ర స్థాయిలో జరుగుతోంది. ఇజ్రాయెల్ గాజాను నేల మట్టం చేసింది. సుమారు 30 వేల కంటే ఎక్కువే మంది చనిపోయారు. వారిలో మహిళలు, పిల్లలే ఎక్కువగా ఉన్నారు. అలాగే లక్షలాది మంది గాయపడ్డారు. ప్రస్తుతం వారికి వైద్య సదుపాయాలు లేవు. తినడానికి తిండి లేదు. ఉండటానికి ఇళ్లు లేకుండా ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన గుడారాల్లో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. ఇవన్నీ ముస్లిం దేశాలకు ఆగ్రహం తెప్పిస్తాయనడంలో ఎవరికి ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు. దీంతో ముస్లిం దేశాలు ఎక్కువగా ఉండే ఆగ్నేయాసియా, పశ్చియ ఆసియా ప్రజలు పాశ్చాత్య దేశాల వస్తువులను బాయ్‌కాట్ చేయాలని పిలుపు ఇచ్చారు. దీంతో బహుళ జాతి కంపెనీల అమ్మకాలు గణనీయంగా పడిపోయాయి. బాయ్‌కాట్ ఎంఎన్‌సి పిలుపుఇవ్వడంతో స్టార్‌బక్స్, మెక్‌డొనాల్డ్ యూనీలీవర్ వ్యాపారం ఆగ్నేయాసియా, పశ్చిమ ఆసియాలో బాగా పడిపోయాయి. పశ్చిమాసియా, ఉత్తర ఆఫ్రికాకు చెందిన ఫ్రాంచైజీ ఆపరేటర్ అమ్మకాలు తగ్గడంతో సిబ్బందిని తగ్గించుకోవాల్సి వచ్చిందని చెప్పారు. గాజా వార్ ప్రభావం తమ సేల్స్‌పై కనిపిస్తోందని వివరించారు. కేవలం స్టార్‌బక్స్ మాత్రమే కాదు. మెక్‌డొనాల్డ్ యూనీలీవర్‌ల అమ్మకాలు కూడా బాగా తగ్గిపోయాయి. గాజాలో ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడ్డం చూసిన తర్వాత ముస్లిం దేశాలు పాశ్చాత్య దేశాల ఉత్పత్తుల కొనుగోలు చేయరాదని నిర్ణయించాయి. దీంతో పాశ్చాత్య దేశాలకు చెందిన దిగ్గజ కంపెనీలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నాయి. ఉదాహరణకు స్టార్‌బక్స్, మెక్‌డొనాల్డ్ యూనీలీవర్ అమ్మకాలు పశ్చిమాసియాతో పాటు ఇతర ఇస్లామిక్ దేశాలతో పాటు ఆగ్నేయాసియాలో అమ్మకాలు బాగా తగ్గిపోయాయి. ఈ దేశాల్లోని ప్రజలు అతి పెద్ద కంపెనీల ఉత్పత్తుల కొనుగోళ్లను నిలిపి వేశారు. దీంతో కంపెనీలు కూడా పెద్ద ఎత్తున లే ఆఫ్‌లు ప్రకటించేశాయి. ఉదాహరణకు కువైట్‌కు చెందిన అల్‌షయా గ్రూపును తీసుకుంటే దేశంలోని తమ స్టోర్‌లలో పెద్ద ఎత్తున లే ఆఫ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని గత బుధవారం నాడు కంపెనీ సిఇఒ సిఎన్ఎన్‌కు చెప్పారు. గాజాలో పరిస్థితులు దారుణంగా తయారైన తర్వాత ఈ పరిస్థితి మొదలైంది అన్నారు. వాస్తవానికి గత మంగళవారం నాడు రాయిటర్స్ వార్తా సంస్థ అల్‌షయా గ్రూపు కంపనీ స్టార్‌బక్స్ బ్రాండ్ ఫ్రాంచైజీ తమ సంస్థ నుంచి సుమారు 2,000 మంది సిబ్బందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. అయితే అల్‌షయా గ్రూపు మాత్రం ఈ సంఖ్యను నిర్ధారించలేదు. కాగా ఈ కంపెనీలో సుమారు 50 వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. కనీసం 4% మంది ఉద్యోగులపై వేటు పడే అవకాశం ఉందని కంపెనీ వర్గాలే చెబుతున్నాయి. ఇక స్టార్‌బక్స్‌ను తీసుకుంటే మధ్యప్రాచ్యంతో పాటు ఉత్తర ఆఫ్రికాలోని 11 దేశాల్లో సుమారు 1,900 స్టోర్‌లు నిర్వహిస్తోంది. సుమారు 19 వేల మంది ఈ స్టోర్‌లలో పని చేస్తున్నారు. అయితే ఈ ఏడాది జనవరిలో స్టార్‌బక్స్ వార్షిక అమ్మకాల అంచనాను గణనీయంగా తగ్గించుకుంది. ఎందుకంటే పశ్చిమాసియాలో గాజా-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం మొదలైనప్పటి నుంచి సేల్స్ అంచనాను కుదించాయి. అంతేకాకుండా 2023- 24 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మార్కెట్ అంచనాలను కూడా చేరుకోలేకపోయింది. సియాటెల్ ప్రధాన కార్యాలయంగా పని చేస్తున్న ఈ కాఫీ చెయిన్ దిగ్గజం గత కొంత కాలం నుంచి తాము ఇజ్రాయెల్‌కు అనుకూలం కాదని పెద్ద ఎత్తున ప్రకటనలు గుప్పిస్తున్నా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. తమ వెబ్‌సైట్‌లో ఎఫ్ఎక్యూ సెక్షన్‌లో తమ కంపెనీకి టెల్ అవీవ్‌తో ఎలాంటి సంబంధాలు లేవని.. అక్కడి ప్రభుత్వానికి తమ మద్దతు లేదని కూడా వివరణ ఇచ్చుకుంది. అయినా అమ్మకాలు మాత్రం పుంజుకోవడం లేదు కదా మరింత తగ్గుముఖం పడుతున్నాయి. ఈ సెగ కేవలం స్టాక్‌బక్స్‌కు మాత్రమే కాదు. ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు మెక్‌డొనాల్డ్ యూనీలీవర్‌కు కూడా తాకింది. యూనీలీవర్ బ్రాండ్‌లు అయిన డోవ్, సన్‌సిల్క్, రెక్సోనా అమ్మకాలు కూడా గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. యూనీలీవర్ ఆగ్నేయాసియా అమ్మకాలు ఇండోనేషియాలో రెండంకెల్లో తగ్గాయని కంపెనీ ఈ నెల 8వ తేదీన ఎర్నింగ్ కాల్స్‌లో వెల్లడించింది. ఇండోనేషియాలో నాలుగో త్రైమాసికంలో అమ్మకాలు డబుల్ డిజిట్‌లో తగ్గుముఖం పడతాయని బహుళ జాతి కంపెనీలు ఆందోళన చెందుతున్నాయి.అలాగే మెక్ డొనాల్డ్ కంపెనీ సిఈఒ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మధ్యప్రాచ్య దేశంలో పాటు ఇతర ముస్లిం దేశాలు ఉదాహరణ మలేషియా, ఇండోనేషియాలో అమ్మకాలు తగ్గాయని మెక్ డొనాల్డ్ సిఈఒ క్రిస్ కెంప్‌జినికి తెలిపారు. గాజా, ఇజ్రాయెల్ యుద్ధం జరిగినంత కాలంలో పరిస్థితులు మెరుగుపడే అవకాశాల్లేవని మెక్‌డొనాల్డ్ సిఇఒ భావిస్తున్నారు. ప్రస్తుతం గాజాలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీని ప్రభావం తమ బ్రాండ్‌లపై కనిపిస్తోందన్నారు. ఇదే ప్రభావం స్టాక్‌బక్స్‌పై పడింది. మలేషియాలోని స్టార్ బక్స్ ఫ్రాంచైజీ ఆపరేటర్ బెర్జాయా ఫుడ్‌బెర్హాడ్ 2022 డిసెంబర్‌తో పోల్చుకుంటే 2023 డిసెంబర్‌తో ముగిసి త్రైమాసికంలో తమ అమ్మకాలు 38.3 శాతం తగ్గాయని చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో బెర్జాయ ఫుడ్ క్యూ2 ఫలితాలను ప్రకటించింది. ఇక రెవెన్యూ విషయానికి వస్తే డిసెంబర్ 31, 2023 నాటికి చూస్తే 182.5 మిలియన్ ఆర్ఎం స్థానిక కరెన్సీకి పడిపోయింది. ఇవన్నీ ఇలా ఉంటే అమెరికాలో పటేల్ బ్రదర్స్‌కు కూడా ముస్లింల నుంచి సెగ తగిలింది. గత వారం చికాగోని ముస్లింలు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించి పటేల్ బ్రదర్స్‌లో వస్తువుల కొనుగోలు చేయరాదని పెద్ద భారీ ప్రదర్శనే నిర్వహించారు. ఇక అమెరికాలోని ప్రతి నగరంలో పటేల్ బ్రదర్స్ గ్రాసరీ స్టోర్స్ అంటే కిరాణా స్టోర్ కనిపిస్తుంటాయి. తాజాగా గాజా- ఇజ్రాయెల్ యుద్ధం మొదలైన తర్వాత ఇక్కడి ముస్లింలు కూడా పటేల్ బ్రదర్స్‌కు వ్యతిరేకంగా గళం ఎత్తారు. దేశంలోని ముస్లింలు పటేల్ బ్రదర్స్ వస్తువులు కొనుగోలు చేయరాదని పెద్ద ఎత్తున చికాగో ప్రదర్శన నిర్వహించి ముస్లిం ప్రజలను అప్రమత్తం చేశారు. మొత్తానికి చూస్తే గాజా ఇజ్రాయెల్ మధ్య యుద్ధం బహుళ జాతి కంపెనీల బ్యాలెన్స్ షీట్లను బలహీనం చేస్తున్నాయనేది మాత్రం వాస్తవం. యుద్ధం వల్ల స్థానిక పౌరులు ఇబ్బంది పట్టమే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందనడానికి ఇదో చక్కటి ఉదాహరణ.

# లక్ష్యాన్ని ముద్దాడిన ఉద్ధంసింగ్

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన వారెందరో...అయితే అమర వీరుడు ఉద్దం సింగ్ ఆత్మార్పణం ఒక ప్రత్యేకం. కళ్ళముందే అగణిత ప్రాణాలను కిరాతకంగా తుపాకీ గుళ్ళకు బలి చేసిన శ్వేత జాతి అధికారిని హతమార్చి పగ తీర్చుకున్న సందర్భం. దేశ చరిత్రలో చెరిగి పోలేని దేశభక్తికి పరాకాష్టగా నిలిచిన ముఖ్య ఘట్టం. జలియన్ వాలా బాగ్ మారణ కాండలో ప్రాణాలతో బయట పడిన యువకుడు తాను చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చడానికి, పగ తీర్చకోవడానికి ఏళ్ళ తరబడి నిరీక్షించి, లక్ష్య సాధనలో దేశాన్ని వదిలి, విదేశానికి శ్రమకోర్చి వెళ్ళి, సమయం కోసం వేచి ఉండి, నర రూప రాక్షసుడైన డయ్యర్ ను హత మార్చి, ఉరి తాడును ముద్దాడిన దేశం గర్వించదగ్గ అమరుడు ఉద్దమ్ సింగ్ సాహసోపేత నేపద్యం అనన్య సామాన్యం, అపూర్వం, అసమానం. ఈ చారిత్రక నేపథ్యం గురించి తెలుసు కోవాలంటే 102 ఏళ్లు వెనకకు వెళ్లాల్సిందే. పంజాబ్, బెంగాల్ లో నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులుతున్న అసంతృప్తి (ముఖ్యంగా బాంబే మిల్ వర్కర్స్ లో), మొదలైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి యైన సిడ్నీ రౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు. రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుసరించి బ్రిటీష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది. ఈ చట్టం ద్వారా తిరుగుబాట్లను అణిచి వేయడానికి వైస్రాయ్ లకు విశేష అధికారాలను కట్టబెట్టారు. ప్రెస్ నోళ్ళను కట్టేయడానికీ, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగుబాటు దారునిగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశమైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టం పై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. జలియన్ వాలాబాగ్ దురంతం భారత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో జరిగిన అత్యంత దురదృష్టమైన సంఘటన. 1919, ఏప్రిల్ 13న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ లోగల స్వర్ణ దేవాలయం పక్కనే ఉన్న జలియన్ వాలాబాగ్ తోట లో దాదాపు 20 వేలమంది ప్రజలు సమావేశ మైనారు. అది వైశాఖ మాసం, సిక్కులకు ఆధ్యాత్మిక నూతన సంవత్సరం. వారు అక్కడ సమావేశ మవడానికి ముఖ్య కారణం, ప్రముఖ నేతలు ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉపన్యాసాలను వినడం, అనేక విమర్శలకు గురైన రౌలట్ చట్టం క్రింద సత్యపాల్, సైఫుద్దీన్ కిచ్లూ లను అక్రమంగా నిర్బంధించడాన్ని వ్యతిరేకించడం. ఏప్రిల్ 13, 1919 న బ్రిటీష్ సైనికులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశమైన నిరాయుధులైన స్త్రీ, పురుషులు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పులు పది



నిమిషాల పాటు కొనసాగాయి. ఇరుకైన సందుల కారణంగా వాహనాలు బాగ్ లోపలికి రాలేక పోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాలతోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలా వాటికి తాళాలు వేసి ఉన్నాయి. కాల్పుల కారణంగా వందలమంది మరణించారు. 1650 రౌండ్లు కాల్పులు జరిగాయి. అప్పటి ఆంగ్ల ప్రభుత్వ లెక్కల ప్రకారం 379 (337 పురుషులు, 41 మంది బాలురు, 6 వారాల పసికందు) మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ 1000 కి పైగా మరణించారు. 2000 మందికి పైగా గాయపడ్డారు. అక్కడ స్మారక చిహ్నంపైన వ్రాసిన సమాచారం ప్రకారం అక్కడి బావిలోంచి 120 శవాలను బయటకు తీశారు. నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడిన వారిని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు. పంజాబ్ అమృత్ సర్ లోని 1919 ఏప్రిల్ 13 న జలియన్ వాలా భాగ్ లో శాంతియుతంగా వేల మంది సామన్య పౌరులు సమావేశం అయి ఉండగా పోలీసులతో చుట్టుముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేల మంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్. షేర్ సింగ్ (ఉధం సింగ్) 1899 డిసెంబర్ 26 న పంజాబ్ లో సంగ్రూర్ జిల్లా సునం అనే గ్రామంలో కాంబోజి సిక్ కుటుంబంలో జన్మించాడు. తండ్రి తెహల్ సింగ్ పొరుగు గ్రామమైన ఉపాల్ లో జమ్ము రైల్వే క్రాసింగ్ కాపలాదారుగా జీవనం సాగించేవారు. షేర్ సింగ్ (ఉధం సింగ్ ) వారి తల్లి తండ్రులు చనిపోయాక అన్న ముక్తా సింగ్ తో కలిసి అమృత్ సర్ లో సెంట్రల్ ఖల్సా అనాథ ఆశ్రమంలో చేరాడు. అక్కడ సిక్కులకి మతపరమైన దీక్ష చేసి అక్కడ వారి చేత ఉదం సింగ్ అనే పేరుని స్వీకరించాడు. మెట్రిక్యులేషన్ చదువు 1918లో పూర్తి చేసి 1919లో ఆ అనాథ ఆశ్రమం నుండి బయటకి వచ్చాడు. జలియాన్ వాలా బాగ్ సం ఘటనలో యువకుడైన సింగ్ కూడా ఉన్నాడు. అమానుష దాడి తన కళ్ళ ముందే జరగడంతో హత్యాకాండకు సూత్రధారి అయిన డైయ ర్ను జెన రల్ మైకెల్ ఓ డయ్యర్ ను హత మార్చడానికి ప్రతీకారాన్ని ప్రతిన బూ నాడు. భగత్ సింగ్ విప్లవ భావాలకి ఆకర్షితుడై 1927 న భగత్ సింగ్ ఆదేశాల మేరకు విదేశాల నుండి తుపాకులు తెస్తూ పోలీసులకు దొరికి 1931 వరకు జైలు జీవితం గడిపాడు. విప్లవ వీరుడు భగత్ సింగ్ ను ఉరి తీయడం సింగ్ ను కలచి వేసింది. జైలు నుండి విడుదల అయిన తరువాత చదువు పేరుతో పేరు మార్చుకుని, పోలీసుల నిఘా నుండి తప్పిం చుకుని కాశ్మీర్, జర్మనీ మీదగా లండన్ చేరాడు. డయ్యర్‌ని హత్య చేయడానికి పగబట్టి 9 సంవత్సరాలు ఎదురు చూసి 21 సంవత్సరాల తరువాత "మార్చి 1940 మార్చి 13 న" లండన్ కాక్స్ టన్ హాల్ లో డయర్ ని అందరు చూస్తుండగానే తుపాకీతో కాల్చి హత్య చేసి ప్రతీకారం తీర్చుకుని పోలీసులకి స్వచ్ఛందంగా పట్టుబడి తను చంపిన కారణాన్ని నిర్భయంగా చెప్పాడు. దీంతో జూన్ 4, 1940 న, ఓల్డ్ బెయిలీలోని సెంట్రల్ క్రిమినల్ కోర్టులో, జస్టిస్ అట్కిన్సన్ , అతను మరణశిక్ష విధించాడు జూలై 31, 1940 న, ఉధమ్ సింగ్ ను లండన్ లోని పెంటన్ విల్లే జైలులో ఉరి తీసారు. అలా ఉధం సింగ్ ప్రతిజ్ఞను నెరవేర్చుకుని అమరుడైనాడు

# హోమియోపతి... ప్రత్యామ్నాయ వైద్య విధానం అవుతుందా?

ప్రఖ్యాత జర్మన్ అల్లోపతీ ప్రాక్టీషనర్ కొన్నేళ్ల పాటూ అల్లోపతీ వైద్యం చేస్తూ కొన్ని జబ్బుల్ని తగ్గించడం ద్వారా మరికొన్ని జబ్బులు తలెత్తుతూ రావడం గమనించాడు. ఉదాహరణకు అస్మా తగ్గగానే కీళ్ళ నొప్పులు, రుమాటయిడ్ ఆర్థరైటిస్ తగ్గించగానే తీవ్రమైన చర్మ సంబంధ వ్యాధులు రావడం గమనించాడు. ఒక వైద్యుడిగా, పూర్తి స్వస్థత ఇవ్వలేని అటువంటి వైద్యం ప్రామాణికంగా లేదని అనుకున్నాడు. ఏదైనా ఎక్కువ డోసేజ్ మందు శరీరంలోకి పంపకుండా తక్కువ పరిమితమైన మందును పంపి వ్యాధుల్ని కట్టడి చేయలేమా అని మధన పడ్డాడు. ఆయన ఉద్దేశం ఒక్కటే డోసేజ్ తగ్గించి ఇవ్వడం, కాలేయం, కిడ్నీ, గుండె, మెదడు వంటి విలువైన శరీరావయవాలమీద ఎక్కువ వత్తిడి పడకుండా, వాటిని ఎక్కువ డోసేజ్ ఫలితంగా శరీరంలో చేరే టాక్సిన్లు దెబ్బతీయకుండా తక్కువ మందుతో, అసలు మందు ఉందా లేదా అన్నట్టు, మింగడానికి తేలిగ్గా వుండేలా సుమారు వంద రకాల ప్రకృతిలో దొరికే పదార్థాలను ఎంపిక చేసుకొని తన పరిశోధన మొదలు పెట్టాడు.



ఆయన తీసుకున్న శాంపిళ్ళు కూడా అల్లోపతీలో వాడే విధమైనవే, ప్రకృతిలో లభించేవే! సింకొనా బెరడు నుంచే మలేరియా మందు తయారు చేస్తారు. ఆయన దీన్ని పొటెంటైజేషన్ ప్రక్రియ ద్వారా బాగా తక్కువ మోతాదులో ఇచ్చినప్పుడు మలేరియా జ్వర లక్షణాలు తగ్గినట్టు గమనించాడు. ఆయన వద్ద ఎలుకలు గానీ గినియా పిగ్స్ గానీ ఉండేవి కావు. ఆయన శిష్యులు వందమంది హానిమాన్ ఇచ్చిన మందుని వేసుకొని తమలో జరిగిన మార్పుల్ని రికార్డు చేసేవారు. దాంతో ఒక పదార్థం మానవ శరీరం మీద ఎటువంటి ప్రభావం చూపుతుంది అనేది క్షుణ్ణంగా పరిశీలించి ఆ మందు గుణ గుణాల్ని రికార్డ్ చేసేవారు. ఇది చాలా శాస్త్రీయంగా మరే విధానంలో జరగనట్టు మనుష్యుల కోసం మనిషి మీదనే జరిగిన ఒక ప్రయత్నం. ఒక విషం మందుగా ఉపయోగ పడుతుందా లేదా అని పరిశీలించి చూడటానికి స్వయంగా హెర్రింగ్ అనే శిష్యుడు ఒక భయంకర పాము విషాన్ని తన మీద ఎక్కించుకుని చూసినప్పుడు అది ఆయన్ని చావు అంచు వరకూ తీసుకుని వెళ్ళింది. అదే ఆయన లేకసిస్ అనే మందుగా వాడేవారు. మానవజాతి ప్రాణాలు నిలపడం కోసం తన ప్రాణాలను లెక్క చేయని శాస్త్ర వేత్తలు కోకొల్లలు...

ఆయన శిష్యుల్లో అనేకమంది గొప్ప గొప్ప వైద్యులు ఉండేవారు, అప్పటికి ఉన్న ఫిజియాలజీ, అనాటమీ, ఫార్మకాలజీలో నిష్ణాతులైన అనేక మంది ఎండీలు ఆయన వెంట ఉండి స్వయంగా ఆ మందు ప్రభావాల్ని అక్షరం పొల్లుపోకుండా రికార్డ్ చేశారు. కానీ ఆయన మందులు అశాస్త్రీయమైనవని చాలా విస్తృతంగా ప్రచారం చేశారు. పొటెంటైజేషన్ ప్రక్రియ అబద్ధం అన్నారు. మోలిక్యులర్ బయాలజీ ప్రకారం మోలిక్యులర్ మెమరీ ఉంటుందనీ, అది సూక్ష్మ మోతాదులో సైతం పనిచేస్తుందనీ శాస్త్రం నిరూపించింది. మానవ శరీరం బిలియన్ల జీవకణాల సమాహారం. నిజానికి ఇదొక గేటెడ్ కమ్యూనిటీ. అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తే తప్ప ఈ శరీరం సక్రమంగా పనిచేయదు. వెసులుబాటు రీత్యా శరీరాన్ని స్పెషలైజేషన్ పేరుతో తప్పనిసరి అగత్యంగా ఆధునిక వైద్యం వేరువేరు శరీర వ్యవస్థలకు సింప్టమెటాలజీ ఆధారంగా వైద్యం చేస్తూ వస్తోంది. శరీరాన్ని ఒకే ఒక వ్యవస్థగా అర్థం చేసుకొని హోమియో విధానంలో యావత్తు శరీరంలో రుగ్మతల మొత్తాన్ని (మేనిఫెస్టేషన్ ఆఫ్ ఆల్ సింప్టంమ్స్) పరిగణనలోకి తీసుకోవడం నిజానికి ఒక గొప్ప శాస్త్రీయ అంశం. ప్రతి వ్యాధినీ ఎదుర్కొనే సామర్థ్యాన్ని ఈ శరీరం తనకు తానుగా సమకూర్చుకుంటూ రావాల్సిందే. వైద్యం పేరుతో మనిషి చేసేది ఉపశమనం మాత్రమే అన్నది గమనార్హం. అందుకే వైద్యం అనేది తక్కువ నష్టంతో ఎక్కువ ఉపశమనాన్ని కలిగించేదిగా ఉండాలి. ఆ రకంగా ఆలోచిస్తూ వచ్చిందే హోమియో వైద్యశాస్త్రం. అత్యంత సూక్ష్మ మోతాదులు కూడా శరీర జీవకణంలోకి ప్రవేశించి ప్రభావితం చేస్తాయన్న మౌలిక సూత్రం శాస్త్రీయమే. ఒక్క తలనొప్పికి వెయ్యి కారణాలు ఉన్నట్లు, బాహ్యంగా కనపడే శరీరంలోని చాలా రుగ్మతల్లో మూల కారణాలు వేరే అయి ఉండవచ్చన్న ఆలోచనతో హోమియో వైద్యం ముడిపడి ఉంది. అనేక చర్మవ్యాధులు శరీర అంతర్భాగాలలోని రుగ్మతల క్షాళనగా తలపోసింది. ఏది ఏమైనప్పటికీ, వ్యాక్సినేషన్, యాంటీబయాటిక్స్, పెయిన్ రిలీవింగ్ మెడిసిన్స్, సర్జరీ, యాంప్యుటేషన్, అనేక గుండె సంబంధిత స్టెంట్స్ లాంటి పరికరాలు లేకుండా మానవజాతి మనుగడను వూహించలేం. ఇవేవీ హోమియో వైద్య విధానంలో కనీసం ఊహకు కూడా లేవన్న విషయం స్పష్టం. హోమియోపతీ గానీ ఆయుర్వేదం గానీ ఆధునిక వైద్యానికి ప్రత్యామ్నాయ వైద్య విధాన స్థాయిని అందుకోవడం ఇంచుమించు అసాధ్యమే!. కానీ "నిరపాయకరం" అని చెప్పి విడుదలయ్యే ఫార్మా కంపెనీల మందులు అనేక సందర్భాల్లో అనేక రోగాలకు కారణం కావడం, వేల మందులు బదులుగా లక్షల మందులతో మార్కెట్ నిండిపోవడం గమనిస్తూనే ఉన్నాం. గొప్ప వైద్యులు సైతం కార్పొరేట్ కనుసన్నల్లో, రోబోల్లాగా వైద్యం చేయడాన్ని చూస్తూనే ఉన్నాం. అందుకే ఆధునిక వైద్యానికి కచ్చితంగా ఒక ప్రత్యామ్నాయ, లాభాపేక్ష లేని వైద్య విధానాల అవసరం ఎంతైనా ఉంది. హోమియో గురించిన తాత్వికతను చెప్పే ప్రయత్నమే తప్ప దాన్ని సమర్థించబూనడమో, లేదంటే అదొక పూర్తిస్థాయి ప్రత్యామ్నాయమని చెప్పటమో నా ఉద్దేశం కాదు.

# ఎన్నికల నిర్వహణకు అధికారులు సిద్ధంగా ఉండాలి



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు జిల్లా కలెక్టర్లు అన్ని ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు జాబితాపై వచ్చిన అన్ని ఫిర్యాదులను విచారణ జరిపి ఎలాంటి తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్ ను ముందే గుర్తించాలని, పార్లమెంటు ఎన్నికల్లో హోమ్ ఓటింగ్ ప్రక్రియ సక్రమ నిర్వహణకు సరైన ప్రణాళిక ముందు నుంచి సిద్ధం చేసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి తప్పులు చేయవద్దన్నారు. పోలింగ్ రోజు రికార్డింగ్ కోసం సరైన వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వేలువడినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో బాగంగా అవసరమైన వీడియో సర్వేలెన్సు, వీడియో వీక్షణ తదితర పనుల కోసం అవసరమైన కెమెరాలను ముందే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించి ఎన్నికల సంఘానికి పంపించే బాధ్యతను జిల్లా కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మోడల్ పోలింగ్ కేంద్రాలను బాగా తీర్చిదిద్దారని, అదేవిధంగా పార్లమెంటు ఎన్నికలలో సైతం మంచి మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఇందుకు ముందే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, మోడల్ పోలింగ్ కేంద్రాలపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సమాచారాన్ని ఈనెల 13 లోగా పంపించాలని, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది డేటా అప్డేషన్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. అడిషనల్ సీఈవో లోకేష్ , సర్ఫరాజ్ అహ్మద్ లు మాట్లాడుతూ.. ఓటరు జాబితా , పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ స్టేషన్లో మౌలిక సదుపాయాలు, వివిధ రకాల నోడల్ టీములకు ఇచ్చే శిక్షణ కార్యక్రమాలు , ఎన్నికల వెలువడిన తర్వాత ప్రతిరోజు సమర్పించే నివేదికలు, పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే మీడియా సమావేశం, పొలిటికల్ పార్టీల కు సమాచారం, డీ ఫేస్ మెంట్ ,అనుమతులు, ఫిర్యాదుల పరిష్కారం ,ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, సెక్టోరల్ అధికారుల నియామకం, హోమ్ ఓటింగ్, నామినేషన్ల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,తదితర అంశాలపై వివరించారు. కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి ట్రైనీ కలెక్టర్ వికాస్ మెహాత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టెంపుల్ ఈవో పై చర్యలు తీసుకోవాలి

**ఏర్పుల శ్రీనివాస్**




**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** యాదాద్రి గుట్టపై బ్రహ్మోత్సవాల ప్రారంభానికి ప్రభుత్వం తరపున వెళ్ళిన దళిత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను నేలపై కూర్చోబెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులను వారి సతీమణుల సైతం కుర్చీలలో కూర్చొని మల్లు భట్టి విక్రమార్క పట్ల కులవివక్షకు గురి చేయడం సిగ్గుచేటు అని, దీనికి తక్షణమే సీఎం బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, దళిత రత్న ఏర్పుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళ వారం పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంటు ప్రారంభోత్స వానికి సైతం భారత ప్రథమ పౌరురాలిని ఆహ్వానించకుండా అవమాన పరచడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులను చిన్నచూపు చూస్తూ భారత రాజ్యాంగం సాక్షిగా తీవ్ర అవమానాలకు గురిచేస్తున్నాయన్నారు. దళిత బహుజన సంఘాలను ఐక్యం చేసి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## గ్రామాల మధ్య అంతర్గత బ్రిడ్జిల నిర్మాణంతో మెరుగైన రవాణా

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**నూతన కల్వర్టుల నిర్మాణాలకు శంకుస్థాపన**



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** గ్రామాల మధ్య మెరుగైన రవాణా సౌకర్యం కోసం కల్వర్టులు, బ్రిడ్జిల నిర్మాణం చేపడుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండల పరిధిలోని అండూరు, వావిలాల జంగంపేట గ్రామాల పరిధిలో 76 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న కల్వర్టుల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం లక్ష్మీపతి గూడెంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం గత పది సంవత్సరాలలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దామని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పూర్తి పారదర్శకతతో నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ రవీందర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, తాజా మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీజీవిపి క్యాలెండర్ ఆవిష్కరణ




**వాస్తవ నేస్తం,నిర్మల్:** విద్యారంగ సమస్యలపై విద్యార్థుల పక్షాన టీజీవీబీ పోరాటం చేస్తుంది అని టీజీవీబీ జిల్లా అధ్యక్షుడు కొట్టూరి ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి జాదవ్ పరుశురాం, ప్రైవేట్ పాఠశాలల ట్రస్మా ప్రెసిడెంట్ చంద్ర గౌడ్, ఎంఈఓ శంకర్ లు టీజీవీబీ నూతన క్యాలెండర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ జిల్లా అది కారి పరశురాం, శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ జగతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ విద్యార్థుల కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ పట్టణ కన్వీనర్ జుమెరత్ సాయి చరణ్, పట్టణ కో కన్వీనర్ జాదవ్ మిథున్, చౌహాన్ సచిన్, రాథోడ్ చౌహాన్, జై కుమార్, జాదవ్ మనోరాజ్, రాథోడ్ బాలాజీ, గణేష్, రిత్విక్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపీటీసీ ఒగ్గు శ్రీనివాస్



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** ఇస్రితాబాద్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను ఎంపీటీసీ ఒగ్గు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రంజిత్ కుమార్, సొసైటీ చైర్మన్ చదువు మల్లేశం, గ్రామస్తులు శ్రీనివాస్, శ్రీనివాస్, హాజీ పటేల్, సయ్యద్ రసూల్, రాములు, సునీల్, రేణుక, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆ మూడు సీట్లపై వార్



**హైదరాబాద్ :** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మూడు సెగ్మెంట్లకు అభ్యర్థుల ఎంపిక విషయంలో మంత్రులు సహా కాంగ్రెస్ అగ్రనేతల మధ్య మినీ వార్ నడుస్తోంది. తమకు నచ్చిన అభ్యర్థులకు టిక్కెట్లు ఇప్పించేందుకు అగ్రనేతలు లాబీయింగ్ చేస్తున్నట్లు సమాచారం. ఉదాహరణకు ఖమ్మం టికెట్ కోసం తీవ్ర లాబీయింగ్ జరుగుతోంది. ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి ఇప్పటికే ఈ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. నందిని, ప్రసాద్ లకు అధిష్టానం ఆమోదం పొందేందుకు విక్రమార్క, శ్రీనివాసరెడ్డి లు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. విక్రమార్క సోదరుడు మల్లు రవి కూడా టికెట్ పై కన్నేయడం గమనార్హం. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన రవి టికెట్ ఆశించడంతో తన పదవికి రాజీనామా చేశారు. నాగర్ కర్నూల్ సెగ్మెంట్ నుంచి పోటీ చేయాలనుకుంటున్నారు. ఇప్పుడు ఖమ్మం అభ్యర్థిని ఖరారు చేయడంలో పార్టీ రాష్ట్ర నాయకత్వం తీవ్ర ఒత్తిడికి లోనయ్యే పరిస్థితి ఉంది. ఒకవేళ మల్లు రవికి పార్టీ అనుమతి లభిస్తే ఖమ్మం టికెట్ కోసం నందినిని పరిగణనలోకి తీసుకునే అవకాశం లేదని సమాచారం. మూడు రిజర్వ్ సెగ్మెంట్లలో టిక్కెట్ల కేటాయింపులో కూడా కుల సమీకరణం ఉంది.నాగర్ కర్నూల్, వరంగల్, పెద్దపల్లి రిజర్వ్ స్థానాలు. నాగర్ కర్నూల్ టికెట్ మాల సామాజిక వర్గానికి చెందిన మల్లు రవికి కేటాయిస్తే మిగిలిన రెండు సెగ్మెంట్లను మాదిగ సామాజికవర్గ నేతలకు కేటాయించే అవకాశం ఉంది. మరోవైపు నాగర్ కర్నూల్ టికెట్ రేసులో మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కూడా ఉన్నారు. ఈ టికెట్ ను మాదిగ సామాజిక వర్గానికి చెందిన సంపత్ కు పార్టీ కేటాయిస్తే పార్టీ మాల సామాజికవర్గ నేతలకు పెద్దపల్లి లేదా వరంగల్ టికెట్ దక్కే అవకాశం ఉంది.కరీంనగర్ సెగ్మెంట్ లో వెలమ నేతకు, రెడ్డి నేతకు మధ్య పోరు నడుస్తోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ లో పొన్నం ప్రభాకర్ ను బరిలోకి దింపాలని పార్టీ భావించడంతో మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ఆ టికెట్ ఆశించినా ఆమోదం లభిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆయనకు సీనియర్ నేత వెలిచాల జగపతిరావు కుమారుడు రాజేందర్ రావు నుంచి గట్టి పోటీ ఎదురుకానుంది. కరీంనగర్ సెగ్మెంట్ లో ఇతర సామాజిక వర్గాల నేతల కంటే వెలమ నేతలదే పైచేయి కావడంతో ఆసక్తికరంగా మారింది.

# కమ్మేస్తున్న కరువు

**హైదరాబాద్ :** కరువు కమ్ముకొస్తోంది. పంట పొలాలు బీళ్లు వారుతున్నాయి. సాగునీరు అందక కళ్ల ముందే ఎండుతున్న పంటలతో రైతుల దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. గతేడాది మాదిరిగా ఈ యాసంగిలో కూడా పంటలు పండించుకో వచ్చుని భావించిన రైతులకు ఈయాసంగి కష్టాలు, నష్టాలే మిగిలే అవకావం కనిపిస్తోంది. కరీంనగర్ జిల్లాలో కరువు విళయతాండవం చేస్తోంది. కమలాపూర్, భీమదేవరపల్లి మండలాల్లో పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయి. ఎస్సారెస్పీ, ఎత్తిపోతల ద్వారా సాగునీరు అందుతుందని ఆశించిన 12 గ్రామాల రైతుల వరి పంటలు పూర్తిగా ఎండిపోయే దశకు చేరుకున్నాయి. సుమారు 10 వేల ఎకరాల్లో వరి ఎండిపోతోంది.ఇటీవలే అధికారులను కలిసిన రైతులు ఎస్సారెస్పీ డీబీఎం 22ఏ, 22బీ ద్వారా సాగునీరు విడుదల చేయాలని కోరినా ఫలితం లేదు. కొందరు బావుల్లో పూడిక తీయించే పనుల్లో నిమగ్నం కాగా, మరికొందరు బోర్లు వేయించేందుకు అప్పులు చేస్తున్నారు. యాసంగి ఆరంభంలో తెగుళ్లు పంటలపై దాడి చేయగా ఇప్పుడు పొట్ట దశలో ఉన్న పంటలకు నీరందక ఎండిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.దాదాపు ఐదేళ్లుగా బోర్లకు గిరాకీ తగ్గింది. మంచి వర్షాలు కురవడంతోపాటు కాళేశ్వరం ఎత్తిపోతలతో




చెరువలను ముందే నింపడంతో సాగునీటితోపాటు భూగర్భ జలాలు పుష్కలంగా ఉండేవి. దీంతో బోర్లు, బావులు తవ్వకా లు ఆగిపోయాయి. బోరు యంత్రాలు పట్టణాల్లో ఇళ్లకు బోర్లు వేసే పనులు మాత్రమే చేశాయి. అయితే ఈ ఏడాది వర్షాలు ముఖం చాటేశాయి. ఆగస్టు తర్వాత వానలు కురవలేదు. దీంతో చెరువులు, కుంటలు, జలాశయాల్లో నీరు ఇంకిపోతోం ది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో రైతులు పంటలను కాపాడుకునేందుకు మళ్లీ బోరు యంత్రాలను ఆశ్రయిస్తున్నారు. బావులు తవ్వేవారిని పిలిపిస్తున్నారు. గతంలో వారబంధీ పద్ధతిలో పంటలకు కాలువల ద్వారా నీరు వదిలేవారు. కానీ ఇప్పుడు ఉత్తర తెలంగాణ వరప్రదాయిని అయిన ఎస్సారెస్పీతోపాటు మిడ్మానేరు, లోయర్ మానేరు, ఎల్లంపల్లి జలాశయాల్లో నీటిమట్టం పడిపోయింది. మరోవైపు కాళేశ్వరం ఖాళీ అయింది. నీటిని ఎత్తిపోసే పరిస్థితి లేదు. దీంతో కాలువల నీళ్లులేక బోసిపోతున్నాయి.

# పతంగ్, చేయి చెట్టా పట్టాల్

**హైదరాబాద్ :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పాతబస్తీ రాజకీయలు రసవత్తరంగా మారుతున్నాయి. సరికొత్త ఎత్తులు, పై ఎత్తులతో పార్టీలు వ్యూహాలు రచిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి మజ్లిస్ దగ్గర అవుతుందా? అంటే అవుననే అంటున్నాయి తాజా రాజకీయ పరిణామాలు. ఇటీవలే పాతబస్తీలో మెట్రో రైలు పనుల శంకుస్థాపన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. హైదరాబాద్ లోక్ సభ నుంచి ఓటమి ఎరుగని మజ్లిస్ పార్టీ ఈసారి కూడా నూటికి నూరు శాతం తమదే విజయం అని ధీమాతో ఉన్నా.....ఇటు బీజేపీని అటు ఎంబీటీ పార్టీలను ఎదురుకునేందుకు ఒవైసీ కొత్త ఎత్తుగడలను మారుస్తున్నారు.విరించి హాస్పిటల్స్ ఛైర్మెన్ మాధవి లతకు బీజేపీ అధిష్టానం హైదరాబాద్ టికెట్ ఇవ్వడంతో మజ్లిస్ పార్టీ అప్రమత్తమైంది. దీనికి పాతబస్తీ ఫలాక్ నామాలో సీఎం శంకుస్థాపన వేదికపై చేసిన వ్యాఖ్యలే నిదర్శనమని రాజకీయ పరిశీలకులు అభిప్రయపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీతో గత కొన్నాళ్లుగా ఎడమొహం పెడమొహంగా ఉన్న మజ్లిస్ పార్టీ దోస్తానా కోసం తన స్వరం మార్చినట్టు స్పష్టంగా కనిపిస్తుంది. ఫలక్ నామాలోని బహిరంగసభలో అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ....... "సీఎం రేవంత్ రెడ్డి మొండి వాడు ఆయన మొండితనమే ఆయన్ని ఈరోజు ఈ స్థాయికి తీసుకొచ్చింది. నేను నా పార్టీ వాళ్లు తల తిక్కోల్లం అయినప్పటికీ మరో ఐదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హాయిగా నడిపేందుకు మేము పూర్తిగా సహకరిస్తాం" అంటూ అసదుద్దీన్వ్యాఖ్యానించారు. ఇటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.....మజ్లిస్ పార్టీని ఓడించేందుకు చాలా ప్రయత్నాలే చేశాం కానీ వీలు కాలేదు. ఎన్నికల్లో మాత్రమే రాజకీయాలు ఆ తరువాత అభివృద్ధి పైనే మా దృష్టి అంతా " అని ఆయన తెలిపారు.ఒకవేళ ఎంఐఎం కాంగ్రెస్ పార్టీకి దగ్గర అయితే హైదరాబాద్ పార్లమెంటరీస్థానానికి కాంగ్రెస్ పార్టీ తరఫున డమ్మీ అభ్యర్థిని ఎన్నికల బరిలో దించి పావులు కదుపుతుందా? ఒకవేళ అదే నిజమైతే మరి బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఏమిటి అని చర్చ పాత బస్తీ రాజకీయాల్లో జోరుగా జరుగుతుంది. బీఆర్ఎస్ తో కూడా దోస్తానా కొనసాగించి హైదరాబాద్ వరకు తమకు అనుకూలంగా ఉండే అభ్యర్థిని ఎన్నికల బరిలో దింపి గులాబీ పార్టీ సహకరిస్తుందా? అనేది ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్ నుంచి డమ్మీ అభ్యర్థులు ఎన్నికల బరిలో దిగితే తమకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని మజ్లీస్ పార్టీ భావిస్తుంది.మరోవైపు హైదరాబాద్ పార్లమెంటరీ స్థానం నుంచి బరిలో నిలిచేందుకు ప్రయత్నిస్తున్న మజ్లీస్ బచావో పార్టీ, కాంగ్రెస్ పార్టీ నుంచి తమకు పూర్తిస్థాయిలో మద్దతు లభిస్తుందని గంపెడు ఆశలతో ఉంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో యకుత్ పురా నియోజకవర్గ నుంచి కేవలం 878 ఓట్ల తేడాతో పరాజయం పాలైనా..... మజ్లీస్ పార్టీకి మాత్రం చుక్కలు చూపించిన ఆ పార్టీ అధికార ప్రతినిధి అంజదులా ఖాన్ సైతం హైదరాబాద్ పార్లమెంటు స్థానంపై కన్నేశారు. ఇప్పటి నుంచే స్థానిక ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రజలకు దగ్గరవుతున్నారు. అటు ఎంబీటీతో పాటు ఇటు బీజేపీ అభ్యర్థిని ఎన్నికల బరిలో ఎదుర్కోవాలంటే కాంగ్రెస్ పార్టీకి దగ్గర అవ్వడమే రాజకీయంగా కలిసి వస్తుంది అని భావించిన మజ్లిస్ పార్టీ ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తూ వ్యూహాలు రచిస్తోంది.

# అందుబాటులోకి ట్యాంక్ బండ్‌పై కోహినూర్ కథ



**హైదరాబాద్ :** కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో హైదరాబాద్ పర్యాటకానికి సంబంధించిన మరో కొత్త ప్రాజెక్టు ప్రజలకు అంకితమైంది. అత్యాధునిక సాంకేతికతతో వాటర్ స్క్రీన్, మ్యూజికల్ ఫౌంటేన్ పై లేజర్ ఆధారిత సౌండ్ అండ్ లైట్ షోను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ లైట్ అండ్ సౌండ్ షోలో.. ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయమైన 'కోహినూర్' వజ్రం గురించి కథ కూడా ఉంటుంది. తెలంగాణ భూముల్లోనే కోహినూర్ వజ్రం లభించిన సంగతి తెలిసిందే.

కోహినూర్ వజ్రం కథ

తెలంగాణ నుంచి మొదలైన కోహినూర్ కథ.. భిన్న సంస్కృతులు, వివిధ ఖండాలను దాటి చేసిన ప్రయాణాన్ని వాటర్ స్క్రీన్ పై రంగుల రంగుల లేజర్ వెలుతురులో వివరించనున్నారు. ఈ కథను రాజ్యసభ ఎంపీ, సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో.. ప్రముఖ రచయిత ఎస్ఎస్ కంచి రాశారు. ప్లే బ్యాక్ సింగర్ సునీత గాత్రాన్ని అందించగా.. సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్ సంగీతాన్ని అందించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో.. అక్కడి చారిత్రక ప్రాధాన్యతను వివరిస్తూ సౌండ్ అండ్ లైట్ షోస్ ఉన్నాయి కానీ ఓ చెరువు అలలపై లేజర్ ఆధారిత సౌండ్ అండ్ లైట్ షో ఏర్పాటు చేయడం దేశ చరిత్రలోనే ఇది మొదటిసారి.కోహినూర్ కథతో పాటుగా.. తెలంగాణ చరిత్ర, ఇక్కడి సంస్కృతి, దేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ఈ షోను డిజైన్ చేశారు. ఈ షో పర్యాటకులను అమితంగా ఆకట్టుకోనుంది. దీంతో పాటుగా ఈ లేజర్ షోకు వచ్చే పర్యాటకులకు సరైన సైనేజెస్, 800 నుంచి 1000 మంది కూర్చునేలా సీటింగ్ ఏర్పాట్లున్నాయి. ఇందుకోసం అన్ని వసతులతో కూడిన గ్యాలరీని ఏర్పాటుచేశారు. దీన్ని కూడా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇతర అధికారులు పాల్గొననున్నారు.

**ఈ ప్రాజెక్టు ప్రత్యేకతలు**

**రొబోటిక్ నాజిల్స్ అండ్ లైటింగ్ :** వెయ్యికి పైగా రొబోటిక్ నాజిల్స్, ఆఓచీ ప్రొటోకాల్ తో అడ్వాన్స్‌డ్ అండర్ వాటర్ లైటింగ్ సిస్టమ్స్ ద్వారా అద్భుతమైన రంగు రంగుల లైట్లు ఆకర్షణీయంగా కనిపిస్తాయి.

**లేజర్ టెక్నాలజీ :** ఆకర్షణీయమైన లేజర్ రంగుల కోసం.. మూడు 40చి ఖీఉః లేజర్స్ ను ఏర్పాటుచేశారు.

**గ్యాలరీ, రూఫ్ టాప్ రెస్టారెంట్ :** 800 నుంచి 1000 మంది కూర్చునేలా సీటింగ్ గ్యాలరీ, సంజీవయ్య పార్క్, మల్టీ మీడియా షోను పనోరమిక్ వ్యూ కోసం రూఫ్ టాప్ రెస్టారెంట్ ఏర్పాటుచేశారు.

**హెచ్డీ ప్రొజెక్షన్ :** ఒక్కొక్కటి 34 వేల ల్యుమెన్స్ సామర్థ్యం గల 3 ఊఆ ప్రొజెక్టర్స్ ద్వారా.. వాటర్ స్క్రీన్ పై స్పష్టమైన, ఆకర్షణీయమైన ప్రొజెక్షన్ ఉండేలా ఏర్పాట్లున్నాయి. బీమ్ మూవీంగ్ హెడ్‌లైట్స్ ద్వారా విజువల్ ఎఫెక్ట్ అందంగా ఉండనుంది.

**కథాపరమైన వర్ణన :** కోహినూర్ వజ్రానికి సంబంధించన కథ, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు, దేశ స్వాతంత్ర్య సంగ్రామం వంటి ఘట్టాలను సాగర్ అలలపై అందమైన లైటింగ్ ప్రొజెక్షన్ ద్వారా.. పర్యాటకులను ఆకట్టుకునేలా వివరిస్తారు. దీనికి తోడు 5.1 డాల్బీ స్టయిల్ సరౌండ్ సౌండ్ సిస్టమ్ ద్వారా ఆడియో ఎక్స్‌పీరియన్స్ కూడా చాలా స్పష్టంగా ఉండబోతోంది.

**రికార్డ్–బ్రేకింగ్ వాటర్ ఫౌంటేన్ :** 260 అడుగుల ఎత్తు, 540లీ130 డైమెన్షన్ తో దేశంలోనే.. అతిపెద్ద, అతి ఎత్తయిన వాటర్ ఫౌంటేన్.. ఈ ప్రాజెక్టులో వినియోగిస్తున్నాయి.


**చారిత్రక ప్రాధాన్యత :** స్టోరీ టెల్లింగ్ విషయంలో, చారిత్రక ఘట్టాలకు సరైన ప్రాధాన్యత విషయంలో.. సాంకేతిక సృజనాత్మకతకు పెద్దపీట వేశారు

# యాదాద్రిలొల్లి... మాములుగా లేదుగా



**నల్గొండ :** ఉదయం నుంచి ఒకటే దుమారం.. మీడియాలో ఒకటే చర్చ.. ఉప ముఖ్యమంత్రి, దళిత నాయకుడు మల్లు భట్టి విక్రమార్కను కింద కూర్చోబెట్టారు.. బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రి కొండా సురేఖను అవమానించారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇంకో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పైన కూర్చున్నారు.. ఇంతకు మించిన దారుణం ఉంటుం దా.. దళితులను ఈ స్థాయిలో చిన్నచూపు చూస్తున్నారు.. బీసీలను అణగదొక్కుతున్నారు.చివరికి ప్రభుత్వ ప్రకటనల్లోనూ రేవంత్ రెడ్డి ఫోటో మాత్రమే వేస్తున్నారు.. ఇక ఎమ్మెల్సీ కవిత అయితే రేవంత్ క్షమాపణ చెప్పాలని.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అయితే ఇది దళితులకు జరిగిన అన్యాయమని? ఇలా రకరకాల విశ్లేషణలు.. వాదనలు.. ఇంతకీ ఇందులో ఎవరి వాదన కరెక్టు? ఎవరి విశ్లేషణ కరెక్టు? చిటుక్కుమన్నా.. వెంటనే అది వ్యాపిస్తోంది. అది నిజమో? అబద్ధమో అనవసరం? ఎంతవరకు సర్క్యులేట్ అయ్యిందనేదే ముఖ్యం.. సోమవారం కూడా అదే జరిగింది.. యాదగిరిగుట్టలో పూజల కోసం సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన సతీమణి గీత, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి వెళ్లారు. అక్కడి పూజల్లో పాల్గొన్నారు. ఇంతవరకు ఉంటే బాగానే ఉండేది. కానీ అక్కడ జరిగిన పూజల్లో ముఖ్యమంత్రి, ఆయన సతీమణి, మరో ఇద్దరు రెడ్డి మంత్రులు పక్క పక్కన కుర్చీల్లో కూర్చున్నారు. ఇటు సురేఖ, అటు విక్రమార్క కింద కూర్చున్నారు.. ఇలా ఎందుకు జరిగిందనేదానికి కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలని కవిత నుంచి ప్రవీణ్ కుమార్ దాకా డిమాండ్ చేస్తున్నారు. గుడి కాబట్టి అందరూ సమానమే కదా, అలాంటప్పుడు కొందరు కుర్చీలో ఎందుకు కూర్చోవాలి? ఇంకా కొందరు కింద ఎందుకు కూర్చోవాలి అనేది వారి ప్రధాన ఆరోపణ. వారు చేస్తున్న ఆరోపణకు తగ్గట్టుగానే అక్కడ సన్నివేశం కూడా ఉంది. సో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పుకోవాల్సి వచ్చింది.వాస్తవానికి ఏదైనా గుడికి ప్రభుత్వ ప్రముఖులు వెళ్లినప్పుడు అక్కడి ఆలయం మర్యాదలతో దర్శనం కల్పిస్తారు. ఇది ఎప్పటినుంచో కొనసాగుతూనే ఉంది. అక్కడిదాకా ఎందుకు అప్పట్లో భద్రాచలం రాముల వారికి కళ్యాణం సమయంలో ముఖ్యమంత్రి మనవడు తన చేతులతో తలంబ్రాలు సమర్పించాడు. దానిని ప్రతిపక్షాలు ఆక్షేపించినప్పటికీ అప్పటి అధికార ప్రభుత్వం లెక్కపెట్టలేదు. అయితే సోమవారం యాదగిరిగుట్ట లో జరిగిన ఘటనలో ఎవరిది తప్పు? ఎవరిది ఒప్పు? అనేది పక్కన పెడితే కాంగ్రెస్ పార్టీ ఇరుకున పడింది. కుర్చీల్లో కూర్చోవడం ద్వారా రెడ్డి అనే వాదాన్ని సోషల్ మీడియా వేదికగా గులాబి పార్టీ శ్రేణులు సర్క్యులేట్ చేస్తున్నారు.. అయితే దీనికి ఇంతవరకు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సమాధానం చెప్పలేదు. మరోవైపు కింద కూర్చోవడం వారికి ఇష్టమైనప్పుడు.. మధ్యలో మీ నస ఏంటని గులాబీ శ్రేణులకు కొంతమంది నెటిజెన్లు కౌంటర్ ఇస్తున్నారు. అంతకుముందు భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ పక్కన భట్టి విక్రమార్కు కూర్చున్నారు. ఆ సమయంలో కింద కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూర్చున్నారు. మరి అప్పుడు రెడ్డి సామ్యం మీకు గుర్తుకు రాలేదా అని కొంతమంది కాంగ్రెస్ నాయకులు కౌంటర్ ఇస్తున్నారు. మొత్తానికి సోమవారం యాదగిరిగుట్టలో జరిగిన ఉదంతాన్ని భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రచారం చేస్తున్నారు.

## కారు...బేజారు..



**హైదరాబాద్ :** ఓడలు బండ్లవుతాయి.. బండ్లు ఓడలవుతాయి అనే సామెత తెలంగాణలో భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) విషయంలో నూటికి నూరుపాళ్లు నిజమవుతోంది. తెలంగాణ ఉద్యమ పార్టీగా ఇక్కడి ప్రజలు ఆ పార్టీని అక్కున చేర్చుకున్నారు. రెండు దశాబ్దాలపాటు ఆదరించారు. అయితే తెలంగాణ ఉద్యమ సమయంలో బాగానే ఉన్న నేతలు అధికారంలోకి వచ్చాక మారిపోయారు. కేసీఆర్ సార్ అయితే పూర్తిగా మారిపోయారు. తెలంగాణ ప్రజలను మరిచారు. నిరుద్యోగులను గాలికి వదిలేశారు. ఇక రాచరిక పాలనకు తెర తీశారు. తాము ఎంత చెబితే అంత అన్నట్లు వ్యవహరించారు. తమను ప్రశ్నించేవాడు ఉండొద్దని ప్రతిపక్షం లేకుండా చేశారు. తెలంగాణలో 2014లో గెలిచినప్పుడు కాంగ్రెస్, టీ డీపీ, చివరకు కమ్యూనిట్లు ఎమ్మెల్యేను కూడా బీఆర్ఎస్‌లో కలుపుకున్నారు. 2018లో గెలిచిన తర్వాత కూడా అదే విధానం అవలంబించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ ఫిరాయింపులను వ్యతిరేకించిన కేసీఆర్.. అధికారంలోకి వచ్చాక ఫిరాయింపులనే ఎక్కువగా ప్రోత్సహించారు. అవసరం లేకున్నా ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్నారు.పదేళ్లు కేసీఆర్ తీరును పరిశీలిస్తూ వచ్చిన తెలంగాణ ప్రజలు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు అస్త్రంతో ఇంటికి పంపించారు. కేసీఆర్ భాషలో చెప్పాలంటే.. ఫిరాయింపులను ప్రోత్సహించిన గులాబీ పార్టీని చీరి చింతకు కట్టారు. కేవలం 39 ఎమ్మెల్యేలకు పరిమితం చేశారు. దీంతో మొన్నటి వరకు వెలుగు వెలిగిన బీఆర్ఎస్ ఇప్పుడు గడ్డు పరిస్థితి ఎదుర్కొంటోంది. ఒకవైపు పార్లమెంటు ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఈ సమయంలో గులాబీ నేతలు ఆ పార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. ఒక్కొక్కరుగా పార్టీ వీడుతున్నారు. ఇది పార్టీ అధినేతను ఆందోళనకు గురిచేస్తోంది. నిన్న మొన్నటి వరకు బలం, బలగం అనుకున్న నాయకులే ఇప్పుడు పక్క చూపులు చూస్తున్నారు.బీఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు ఇప్పటికే పార్టీని వీడారు. పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్‌నేత, నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, జహీరాబాద్ ఎంపీ బీబీ.పాటిల్ బీజేపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, జెడ్పీ ఛైర్మన్లు, మున్సిపల్ ఛైర్మన్లు కూడా కాంగ్రెస్‌లో చేరారు. తాజాగా మాజీ ఎమ్మెల్యేలు సైదిరెడ్డి, జలగం వెంకట్రావు, మాజీ ఎంపీలు సీతారాం నాయక్, గొడెం నగేశ్ బీజేపీలో చేరారు. దీంతో గులాబీ బాస్‌కు ఊహించని షాక్ తగిలింది.పదేళ్లు పార్టీలో ఉండి పదవులు అనుభవించిన నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నా? అధినే కేసీఆర్, వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్‌రావు నోరు మెదపడం లేదు. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు తాము వద్దనుకున్న వాళ్లే పార్టీ వీడుతున్నారని అహంకారపు మాటలు మాట్లాడారు. ఇప్పుడు మాత్రం మౌనం పాటిస్తున్నారు. పార్టీ మారుతున్నవారిని అడ్డుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. మారుతున్న రాజకీయ పరిణామాలతో బీఆర్ఎస్ మనుగడకే ముప్పు తప్పదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పార్టీ పెద్దలకు అత్యంత సన్నిహితంగా ఉండే సైదిరెడ్డి, జలగం వెంకట్రావు, సీతారాంనాయక్ వంటి సీనియర్లు పార్టీ వీడడంతో ఆ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థులే కరువయ్యారు. 17 స్థానాల్లో పోటీ చేసే పరిస్థితి లేకపోవడంతో బీఎస్పీతో పొత్తుకు దిగజారిపోయారు గులాబీ బాస్. మరి ఎన్నికల తర్వాత పార్టీ పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని, ప్రతిపక్ష హోదా కూడా కోల్పోవడం ఖాయమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## ఎనీ టైం అందుబాటులో వుంటా

**పెనమలూరు :** ఫోన్ లిఫ్ట్ చేయలేదని ప్రచారం చేస్తున్న వ్యక్తులకు జోగి రమేష్ కౌంటర్ ఇచ్చారు. నిద్రపోయే టైంలో తప్ప ఇప్పుడైనా అందుబాటులో ఉంటా. ఫోన్ లిఫ్ట్ చేస్తా సమాధానం చెప్తా. పనికట్టుకుని. రాస్తున్నారని అన్నారు. ఎల్లో మీడియా లాగా ముద్ర వేసుకోవద్దని సూచించారు. ప్రజల కోసం పెనమలూరు వచ్చా ప్రజల గుండెల్లో ఉంటా. ఎప్పుడు ఏ అవసరమైన చేతనైన సాయం చేస్తా. ఏ విధమైన సమస్య ఉన్న ఎనీ టైం ఫోన్ చేయండని అన్నారు...

## నటి పెళ్లి చేసుకుని మోసం చేసింది

**విశాఖపట్నం :** ప్రముఖ టీవీ సీరియల్ నటి అడ్డాల ఐశ్వర్య తనను పెళ్లి చేసుకుని మోసం చేసిందని భర్త పిన్నింటి శ్యామ్ కుమార్ మీడియా ముందుకు వచ్చారు. వివా హం తర్వాత 25 లక్షలు కాజేసి విడా కులు కోరుతూ తనను తన తల్లిదండ్రు లను మానసిక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మరో వ్యక్తితో కలిసి తనపై కేసు లు పెట్టి బెదిరింపులకు పాల్పడుతుం దని.. తనకు న్యాయం చేయాలని కోరారు.గతేడాది సెప్టెంబర్ ఆరో తేదీన ఐశ్వర్యతో తనకు వివాహమైందని.. ఆ తర్వాత ఇద్దరం కలిసి హైదరాబాద్కు వెళ్లగా ఆమె నిజస్వరూపం తెలిసిందని శ్యామ్కుమార్ చెబుతున్నాడు.దురల వాట్లకు తోడు రియల్టర్ కరణం రమేష్ బాబుతో వివాహేతర సంబంధం పెట్టు కుని తనను వేధింపులకు గురిచేస్తోం దని ఆరోపించాడు.పెళ్లయిన నెల రోజు లకే ఐశ్వర్య అఫైర్ గురించి తనకు తెలిసి నిలదీస్తే తనపైనే ఎదురుదాడి చేసిందని వాపోయాడు. విడాకులు ఇవ్వకపోతే అక్రమ కేసులు పెడతామ ని వేధింపులకు గురిచేస్తోందని.. ఓ సారి తనపై భౌతిక దాడికి కూడా పాల్ప డిందని శ్యామ్కుమార్ చెబుతున్నా డు. ఐశ్వర్య తల్లిదండ్రులు కూడా ఆమెకే వంతపాడుతూ తన కుటుం బాన్ని వేధిస్తున్నారని మీడియాకు వెల్లడించాడు. ఈ క్రమంలోనే రమేష్ బాబు, ఐశ్వర్యతో తాను మాట్లాడిన ఆడియో కాల్స్ బయటపెట్టాడు.

## సిఎఎ నోటీఫికేషన్ దుర్మార్గం

**విజయవాడ :** వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) అమలుకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వటం దుర్మార్గమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. రానున్న ఎన్నికల్లో మతపరమైన విభజన సృష్టించి లబ్ధి పొందేందుకు బిజెపి పన్నిన కుట్ర. ప్రజాతంత్ర, లౌకికవాదులు బిజెపి కుటిల యత్నాలను ఖండించాలి. సిఎఎ అమలుపై లౌకిక పార్టీలుగా చెప్పుకుంటున్న టిడిపి, వైసిపిల వైఖరి వెల్లడించాలని అయన అన్నారు.

## అవకాశమివ్వండి.. ప్రజల కష్టాలు తీరుస్తా

**విశాఖపట్నం :** కాపు నాయకులంతా ప్రజాశాంతి పార్టీలోకి రావాలని ఆ పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కోరారు. అవకాశమివ్వండి. ప్రజల కష్టాలు తీరుస్తానని అన్నారు. ముద్రగడ పద్మనాభం పునరాలోచించుకుని తమ పార్టీలోకి రావాలన్నారు. 'రెండు కుటుంబాలు, రెండు పార్టీలే ఏపీని ఏలాలా ? బహుజనుల పార్టీ అయిన మాకు అవకాశం ఇవ్వండి. ప్రజల కష్టాలు తీరుస్తా. ఉచిత వైద్యం,విద్య అందిస్తాను. ఏపిని అభివృద్ధి చేస్తా. స్టీల్ ప్లాంటు కారుచౌకగా అదానీకి కట్టబెట్టాలని మోదీ యత్నిస్తే పోరాడాను' అని అన్నారు.

## ఇసుక తవ్వకాలతో రైతులకు నష్టం

**పెద్దపల్లి :** మానేరు పరివాహక, ఉప నదులు, హుస్సేన్ మియా వాగు, చలి వాగు ప్రాంతాల్లో ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలతో రైతులకు నష్టం వాటిల్లుతోందని ముత్తారం మండల కేంద్రానికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నాగినేని జగదీశ్వర్ రావు అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిత్యం వందలాది లారీల్లో ఇసుక తరలించడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి యాసంగి పంటలు ఎండిపో తున్నాయి తెలిపారు. వేబిల్లులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అక్రమ ఇసుక రవాణాపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను అధికారులు పాటించడంలేదని వాపోయారు. ఇసుక తోడడం వల్ల నీరు లేక బోర్లు ఎండి రైతుల పంటలు చేతికి రాకుండా పోయే ప్రమాదం ఉత్పన్నమయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



# స్థానిక వార్తలు

## బైజూస్ ఆఫీసులు బంద్




**న్యూఢిల్లీ :** ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌కు రోజురోజుకూ కష్టాలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. బెంగుళూరులోని తన హెడ్ క్వార్టర్ తప్ప, మిగతా అన్ని ఆఫీసులను ఖాళీ చేసింది. గత ఆరు-ఎనిమిది నెలలుగా ఈ ప్రక్రియ కొనసాగుతోంది. ఖర్చులను తగ్గించుకోవడానికి, సంస్థను లాభదాయకంగా మార్చడానికి ఆఫీసుల కాంట్రాక్టులను పునరుద్ధరించడం లేదు. అయితే 6-10 తరగతుల విద్యార్థులు చదువుకునే దాదాపు 300 ట్యూషన్ సెంటర్‌లు పని చేస్తాయి.ప్రస్తుతం బైజూస్?కు 14 వేల మంది ఉద్యోగులు ఉండగా, ఇక నుంచి వీరంతా ఇంటి నుంచే పనిచేస్తారు. కంపెనీ తన ఉద్యోగులందరికీ ఫిబ్రవరి నెల వేతనాలను పూర్తిగా చెల్లించలేదు. వర్కింగ్ క్యాపిటల్ కొరతను కూడా ఎదుర్కొంటోంది. రైట్స్?ఇష్యూ ద్వారా ఇటీవల సేకరించిన 200 మిలియన్? డాలర్ల డబ్బు వాడుకునే అవకాశం లేకపోవడంతో జీతాలను ఇవ్వలేకపోయామని సంస్థ అంటోంది. కంపెనీ వరుసగా రెండవ సంవత్సరం కూడా బిలియన్ డాలర్ల నష్టాలను నమోదు చేసింది. 2022 ఆర్థిక సంవత్సరంలో రూ. 8,240 కోట్ల నష్టంతో పోలిస్తే, మార్చి 2023తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఇది రూ. 8,553 కోట్లకు పెరిగింది. ఫౌండర్? బైజూ రవీంద్రన్‌ను తొలగించడానికి ఓటు వేసిన ప్రధాన పెట్టుబడిదారులతో యాజమాన్యం న్యాయపోరాటం చేస్తోంది. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో కనీసం ఐదు దివాలా పిటిషన్‌లను కూడా ఎదుర్కొంటోంది..

## రూపాయిలో వాణిజ్యానికి పలు దేశాల ఆసక్తి



**న్యూఢిల్లీ:** పలు వర్ధమాన దేశాలు, సంపన్న దేశాలు భారత్‌తో రూపాయి మారకంలో వాణిజ్యం చేయడానికి ఆసక్తి చూపుతున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.ఈ విధానంలో లావాదేవీల వ్యయాలు తగ్గే అవకాశాలు ఉండటమే దీనికి కారణమని పేర్కొన్నారు. శ్రీలంక, బంగ్లాదేశ్‌తో పాటు పలు గల్ఫ్ దేశాలు ఈ జాబితాలో ఉన్నట్లు ఆయన చెప్పారు. 'ఈ విధానాన్ని సత్వరం ప్రారంభించేలా బంగ్లాదేశ్, శ్రీలంక ఇప్పటికే మనతో చర్చలు జరుపుతున్నాయి. పలు గల్ఫ్ దేశాలు కూడా దీనిపై ఆసక్తి చూపుతున్నాయి. దీని వల్ల ఒనగూరే ప్రయోజనాలు తెలిసే కొద్దీ మరిన్ని దేశాలు కూడా ఇందులో చేరొచ్చు. సింగపూర్ ఇప్పటికే కొంత మేర లావాదేవీలు జరుపుతోంది' అని మంత్రి వివరించారు. ఈ పరిణామం భారత అంతర్జాతీయ వాణిజ్యంలో కొత్త కోణాన్ని ఆవిష్కరించగలదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భారత్ ఇప్పటికే నేపాల్, భూటాన్ వంటి పొరుగు దేశాలతో రూపాయి మారకంలో వాణిజ్య లావాదేవీలు నిర్వహిస్తోంది. యూఏఈ నుంచి కొనుగోలు చేసిన క్రూడాయిల్‌కి తొలిసారిగా రూపాయల్లో చెల్లింపులు జరిపింది.

# ఆ టాటా ఈవీ కారుపై మతిపోయే డిస్కౌంట్




**న్యూఢిల్లీ:** భారత దేశంలో ఇటీవల కాలంలో ఈవీ కార్ల అమ్మకాలు పెరిగాయి. పెరిగిన అనూహ్య డిమాండ్ మేరకు అన్ని కంపెనీలు సరికొత్త ఈవీ కార్లను రిలీజ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్కెట్‌ను ఎక్కువగా ఈవీ కార్లు ముంచెత్తుతున్నాయి. మార్కెట్‌లో పెరిగిన పోటీ నేపథ్యంలో కొన్ని కంపెనీలు ఈవీ కార్ల కొనుగోలుపై కూడా ఆఫర్లను అందిస్తున్నాయి. తాజాగా టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీకు సంబంధించిన ఫేస్లిఫ్ట్, ప్రీ-ఫేస్లిఫ్ట్ వెర్షన్లకు తగ్గింపులను ప్రకటించింది. అయితే ఈ ఆఫర్ ఎంవై 2023తో పరిమిత సంఖ్యలో యూనిట్లకు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. అనేక బ్రాండ్లు తమ మోడల్ పై డిస్కౌంట్లను అందిస్తున్నందున ఈ ప్రమోషన్ ముఖ్యమైన సమయంలో వస్తుంది. ఈ తగ్గింపుల గురించి వివరాలను తెలుసుకుందాం. టాటా నెక్సాన్ ఈవీకు సంబంధించిన ప్రీ-ఫేస్లిఫ్ట్ వెర్షన్ రూ. 3.15 లక్షల భారీ తగ్గింపును పొందుతోంది. ప్రైమ్ రూ. 2.30 లక్షల తగ్గింపుతో లభిస్తుంది. ఇందులో రూ. 50,000 ఎక్స్చేంజ్ బోనస్ ఉంటుంది. అలాగే నెక్సాన్ ఈవీ మ్యాక్స్ రూ. 50,000 ఎక్స్చేంజ్ బోనస్‌తో పాటు రూ. 2.65 లక్షల మరింత ఎక్కువ తగ్గింపును పొందుతుంది. టాటా నెక్సాన్ ఈవీకు సంబంధించిన ప్రీ-ఫేస్లిఫ్ట్ వెర్షన్ 30.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. అలాగే ఈ కారు 129 హెచ్‌పీ శక్తిని ఉత్పత్తి చేసే ఎలక్ట్రిక్ మోటారుకు శక్తినిస్తుంది. దీని వల్ల వాహనం ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 312 కి.మీ వరకు ప్రయాణించవచ్చు. మరోవైపు, ఎలక్ట్రిక్ కారుకు సంబంధించిన మాక్స్ వేరియంట్ పెద్ద 40.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. ఈ కారు 143 హెచ్‌పీ ఎలక్ట్రిక్ మోటారుతో పనిచేస్తుంది. అలాగే ఒక ఛార్జ్‌పై 436 కిమీల పరిధిని అందించగలదు. అలాగే టాటా నెక్సాన్ ఈవీ 2023 మోడల్ పై రూ. 50,000 వరకు తగ్గింపును అందిస్తోంది. అలాగే ఎంవై 2024 యూనిట్లు రూ.20,000 గ్రీన్ బోనస్‌తో అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ మోడల్‌కు ప్రస్తుతం ఎలక్ట్రిక్ ఎస్‌యూవీకు సంబంధించఫేస్లిఫ్ట్ వెర్షన్‌పై ఎలాంటి క్యాష్ డిస్కౌంట్ లేదా ఎక్స్చేంజ్ బోనస్ లేదు. టాటా నెక్సాన్ ఈవీకు సంబంధించిన ఆధునిక డిజైన్, అప్‌డేటెడ్ ఫీచర్లతో ఆకర్షణీయంగా ఉంటుంది. ఈ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ విభిన్న బ్యాటరీ ప్యాక్ తో రెండు వేరియంట్లలో లభిస్తుంది. మీడియం రేంజ్ (ఎంఆర్), లాంగ్ రేంజ్ (ఎల్‌ఆర్) వెర్షన్లు అందుబాటులో ఉన్నాయి. మీడియం రేంజ్ మోడల్స్‌లో 30.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. అలాగే ఈ కారు 325 కి.మీల పరిధిని అందిస్తుంది. మరోవైపు లాంగ్ రేంజ్ వేరియంట్లో 40.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. అలాగే 465 కిమీ పరిధిని అందిస్తుంది.

# ఇండియాలో డేటా సెంటర్‌ను ప్రారంభించనున్న ప్రముఖ సంస్థ




ఇండియాలో టిక్‌టాక్ వినియోగంలో ఉన్నప్పుడు దానికి వచ్చిన ఆదరణ అంతాఇంతా కాదు. చైనాకు చెందిన బైట్‌డ్యాన్స్ అధీనంలోని షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్‌ను మన దేశంలో నిషేధించాక, వినియోగదార్లు ప్రత్యామ్నాయ యాప్‌లపై దృష్టి సారించారు.దీన్ని అవకాశంగా మలుచుకున్న ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా.. తమ ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్‌ను తీసుకొచ్చింది. 2020 జులైలో తొలుత భారత్‌లోనే వీటిని పరిచయం చేసింది. భారత్‌లో రీల్స్‌కు వస్తున్న ఆదరణను గమనించిన మెటా, ఈ డేటాను భద్రపరచేందుకు మనదేశం లోనే డేటా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనుకుంటోంది. ఈ డేటా సెంటర్లలో 10-20 మెగావాట్‌ల సామర్థ్యం కలిగిని చిన్న కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు మెటా అవకాశాలను పరిశీలిస్తోందని తెలిసింది. ఈ డేటా కేంద్రం ఏర్పాటుకు ఎంత మొత్తంలో పెట్టుబడి పెట్టనుంది? ఎక్కడ ఏర్పాటు చేయబోతోంది? వంటి విషయాలు కంపెనీ నిర్వహిస్తున్న అధ్యయనం తర్వాత తెలుస్తుందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు పేర్కొన్నాయి. పరిశ్రమ నిపుణుల ప్రకారం, టైర్-4 డేటా కేంద్రం మన దేశంలో ఏర్పాటు చేయాలంటే సుమారు రూ.50-60 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని కొందరు అభిప్రాయపడుతున్నారు.

# కోహ్లీ.. నువ్వు వరల్డ్ కప్ ఆడొద్దు..! విరాట్‌కు నచ్చజెప్పే పనిలో చీఫ్ సెలక్టర్




ఈ ఏడాది జూన్‌లో అమెరికా, వెస్టిండీస్‌లు సంయుక్తంగా నిర్వహించనున్న టీ20 వరల్డ్ కప్‌కు ముందే భారత జట్టుకు భారీ షాక్ తప్పేట్టు లేదు. స్టార్ బ్యాటర్, ప్రపంచంలోని ఏ పిచ్‌పై అయినా పరుగులు రాబట్టే రన్ మిషీన్ విరాట్ కోహ్లీని టీ20 వరల్డ్ కప్‌లో పక్కనబెట్టనున్నట్టు పుకార్లు షికారుచేస్తున్నాయి. ఈ మేరకు బీసీసీఐ ఇప్పటికే పని ప్రారంభించిందని, అతడిని స్వచ్ఛందంగా తప్పుకునేలా చేసేందుకు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌కు పని అప్పజెప్పినట్టూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. 2022లో ఆస్ట్రేలియా వేదికగా ముగిసిన టీ20 వరల్డ్ కప్ తర్వాత సుమారు ఏడాదిన్నర తర్వాత కోహ్లీ.. ఇటీవలే ఆఫ్ఘనిస్తాన్‌తో స్వదేశంలో జరిగిన టీ20 సిరీస్‌లో ఆడాడు. ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉన్న కోహ్లీ.. రాబోయే పొట్టి ప్రపంచకప్ కూడా ఆడనున్నాడని చాలాకాలంగా వార్తలు వస్తున్నా బీసీసీఐ మాత్రం అతడిని పక్కనబెట్టాలని చూస్తున్నట్టు ప్రముఖ ఆంగ్ల పత్రిక టెలిగ్రాఫ్ ఒక కథనం వెల్లడించింది.

**ఎందుకు..?**

టీ20 వరల్డ్ కప్ జరుగబోయే యూఎస్/వెస్టిండీస్ పిచ్‌లు కోహ్లీ బ్యాటింగ్ శైలికి అనుకూలంగా ఉండవని, అందుకే ఈ మెగా టోర్నీలో రన్ మిషీన్‌ను పక్కనబెట్టాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. టెస్టులు, వన్డేలలో కోహ్లీ నిలకడ, ఆటతీరుపై ఎవరికీ ఎలాంటి సమస్యా లేకపోయినా పొట్టి ఫార్మాట్‌లో మాత్రం కోహ్లీ స్ట్రైక్ రేట్ ఆశాజనకంగా లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని సమాచారం. ఆరంభంలో నెమ్మదిగా ఆడుతూ క్రీజులో కుదురుకున్నాక గానీ బ్యాట్ ఝుళిపించని కోహ్లీ ఆటతీరు యూఎస్-విండీస్ పిచ్‌లకు నప్పదని అందుకే అతడిని తప్పించి యువ ఆటగాళ్లను ఆడించాలని సెలక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. దీనిపై అజిత్ అగార్కర్.. త్వరలోనే కోహ్లీని కలిసి అతడిని ఒప్పించనున్నట్టు సమాచారం.

**అదే జరిగితే..**

కోహ్లీ టీ20 వరల్డ్ కప్‌కు మిస్ అయితే అది భారత జట్టుతో పాటు అతడి ఐసీసీ ట్రోఫీ కలకూ ఎండ్ కార్డ్ పడ్డట్టే. బ్యాటర్‌గా కెప్టెన్‌గా ఎన్ని రికార్డులు సాధించినా కోహ్లీ.. ఐసీసీ ట్రోఫీ గెలవలేదని అభిమానుల్లో ఆవేదన ఉంది. గతేడాది వన్డే వరల్డ్ కప్‌లో కోహ్లీతో పాటు రోహిత్‌లు స్వదేశంలో ఐసీసీ ట్రోఫీని సగర్వంగా ఎత్తుకుంటారనుకుంటే ఫైనల్‌లో భారత్ చిత్తు అయింది. ఈ ఏడాది వన్డే వరల్డ్ కప్‌లో ఆడకుంటే కోహ్లీ.. మళ్లీ 2026 టీ20 ప్రపంచకప్ దాకా వేచి ఉండాల్సిందే. అప్పటిదాకా కోహ్లీ ఆడతాడా..? లేదా..? అన్నది అనుమానమే.

వచ్చే ఏడాది ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉన్నా అది జరిగేది పాకిస్తాన్‌లో కావున భారత్ అక్కడికి వెళుతుందా..? లేదా..? అన్నది తేలాల్సి ఉంది. మరి కోహ్లీ బీసీసీఐ కోరిన ట్టు తప్పుకుంటాడా..? ఒకవేళ త్వరలో జరుగబోయే ఐపీఎ ల్‌లో గనక కోహ్లీ రెచ్చిపోయి ఆడి సెలక్టర్లను ఒప్పించ గలిగితే అప్పుడు ఇలాంటి అనుమానాలకు చెక్ పడ్డట్టే

## స్పోర్ట్స్

### ముంబై మిడిలార్డర్ కేక.. విదర్భ ముందు కొండంత లక్ష్యం.. గెలిస్తే చరిత్రే..



దేశవాళీ ప్రతిష్టాత్మకమైన రంజీ ట్రోఫీ ఫైనల్‌లో ముంబై.. విదర్భ ఎదుట 538 పరుగుల భారీ లక్ష్యాన్ని నిలిపింది. తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైనా రెండో ఇన్నింగ్స్‌లో ముంబై బ్యాటర్లు నిలకడగా ఆడారు. ముంబై యువ సంచలనం ముషీర్ ఖాన్ (136) సెంచరీతో మెరవగా కెప్టెన్ అజింక్యా రహానే (73) ఎట్టకేలకు రాణించాడు. శ్రేయస్ అయ్యర్ (95) ఐదు పరుగుల తేడాతో శతకం కోల్పోయాడు. లోయరార్డర్ బ్యాటర్ శామ్స్ ములానీ (50 నాటౌట్) అర్ధ సెంచరీ బాదడంతో 130.2 ఓవర్లలో ముంబై 418 పరుగులకు ఆలౌట్ అయింద. తొలి ఇన్నింగ్స్‌లో 119 పరుగుల ఆధిక్యాన్ని కలుపుకుని ముంబై.. విదర్భ ఎదుట 537 పరుగుల టార్గెట్‌ను నిలిపింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి విదర్భ.. 2 ఓవర్లు బ్యాటింగ్ చేసి వికెట్లేమీ కోల్పోకుండా పది పరుగులు చేసింది. ఇంకా రెండు రోజుల ఆట మిగిలున్న రంజీ ట్రోఫీ ఫైనల్‌లో విదర్భ నెగ్గాలంటే ఏదైనా అద్భుతం జరగాల్సిందే. భారత పిచ్‌లపై నాలుగు, ఐదు రోజులలో బంతి స్పిన్‌కు అనుకూలంగా ఉంటుంది. విదర్భ బ్యాటింగ్ లైనప్ కూడా అంత పటిష్టంగా లేదు. ఈ పరిస్థితులలో ముంబై బౌలర్లను ఎదుర్కొని 538 పరుగులు చేయాలంటే ఆ జట్టు చెమటోడ్చాల్సిందే. రెండు రోజులు క్రీజులో నిలిచి కొండను కరిగించగలిగితే విదర్భ కొత్త చరిత్ర సృష్టించినట్టే. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో ముంబై.. శార్దూల్ ఠాకూర్ (75), పృథ్వీ షా (46), భూపేన్ లల్వాని (37)ల పుణ్యమా అని 224 పరుగులు చేసింది. విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 105 రన్స్‌కే వెనుదిరగడంతో ముంబైకి కీలకమైన ఫస్ట్ ఇన్నింగ్స్ ఆధిక్యం దక్కింది. ఇప్పుడు ఈ మ్యాచ్‌ను విదర్భ డ్రా చేసుకున్నా తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కారణంగా ఫైనల్‌లో ముంబై గెలిచే అవాకశాలు పుష్కలంగా ఉన్నాయి.

### పోటీలో మూడు జట్లు.. మిగిలింది రెండు మ్యాచ్‌లు..




సుమారు మూడు వారాలుగా బెంగళూరు, ఢిల్లీ వ్యాప్తంగా జరుగుతున్న మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) లో లీగ్ దశ ముగింపునకు చేరింది. లీగ్ స్టేజ్‌లో మిగిలుంది ఇంకా రెండు మ్యాచ్‌లే. ఇప్పటికే ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌లు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించగా మిగిలిన మూడు జట్లలో ఒకదానికి ఇంకా ప్లేఆఫ్స్ అవకాశాలున్నాయి. ఒక్క బెర్తు కోసం యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పోటీ పడుతున్నాయి. ఈ మూడు జట్లలోనూ ఆర్సీబీ వైపే మొగ్గు కాస్త ఎక్కువగా ఉన్నా మిగిలిన రెండింటికీ అవకాశాలున్నాయి. రెండు జట్లకూ ఆరు పాయింట్లే ఉన్నప్పటికీ నెట్ రన్‌రేట్ విషయంలో ఆర్సీబీ (o0.027).. యూపీ (-0.371) వెనుకబడి ఉంది. గుజరాత్ జెయింట్స్ ఏడు మ్యాచ్‌లలో రెండు గెలిచి ఐదు ఓడి 4 పాయింట్లతో చివరి స్థానంలో ఉంది. ఆర్సీబీ, యూపీతో పాటు గుజరాత్‌కూ ప్లేఆఫ్స్ ఛాన్స్ ఉంది. అదెలా అంటే..

**యూపీకి ఛాన్స్ :** లీగ్ దశలో యూపీ ఆడాల్సిన మ్యాచ్‌లు పూర్తయ్యాయి. కానీ ఆ జట్టు ప్లేఆఫ్స్ చేరాలంటే నేడు (మంగళవారం) ముంబై - ఆర్సీబీ మధ్య జరిగే మ్యాచ్‌లో బెంగళూరు 60 పరుగుల తేడాతో ఓడిపోవాలి. అప్పుడు ఆ జట్టు నెట్ రన్‌రేట్.. యూపీ కంటే కిందకు పడిపోతుంది. దీంతో యూపీకి ప్లేఆఫ్స్‌కు వెళ్లే అవకాశం దక్కుతుంది.

**గుజరాత్ వెళ్లాలంటే :** పాయింట్ల పట్టికలో ఆఖర్లో ఉన్న గుజరాత్ ప్లేఆఫ్స్ వెళ్లాలన్నా ఆ జట్టు ఆశలు ఆర్సీబీతో పాటు తమ మీద కూడా ఉన్నాయి. ఆర్సీబీ నేటి మ్యాచ్‌లో ఓడిపోయి.. బుధవారం ఢిల్లీతో ఆడబోయే మ్యాచ్‌లో గుజరాత్ గెలిస్తే అప్పుడు బెత్ మూనీ అండ్ కో.కు అవకాశముంది. ఢిల్లీతో మ్యాచ్‌లో గుజరాత్.. 80కి పైగా పరగుల తేడాతో గెలిస్తే ఆ జట్టుకు ప్లేఆఫ్స్‌కు వెళ్లే అవకాశాలుంటాయి.

**ఆర్సీబీ ఏం చేసేనో..** ఢిల్లీతో గత మ్యాచ్‌లో గెలుపుకు అత్యంత సమీపంగా వచ్చి ఒక్క పరుగు తేడాతో ఓడిన ఆర్సీబీ ప్లేఆఫ్స్ చేరాలంటే ఇతర జట్లతో సంబంధమే లేదు. మంగళవారం ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌లో గెలిస్తే ఆ జట్టు నేరుగా ప్లేఆఫ్స్‌కు అర్హత సాధిస్తుంది. ఒకవేళ నేడు ఓడితే అంతే సంగతులు




# మరోసారి డీప్‌ఫేక్ బారిన పడిన రష్మిక

డీప్‌ఫేక్ టెక్నాలజీ సెలెబ్రిటీలకు శాపంగా మారింది. ఈ సరికొత్త టెక్నాలజీని ఎక్కువ శాతం చెడు పనులకే ఉపయోగిస్తున్నారు. చిత్రపరిశ్రమకు చెందిన పలువురు నటీనటులకు సంబంధించిన ఫేక్ వీడియోలు తయారు చేసి వాటిని నెట్టింట్లో వైరల్ చేస్తున్నారు. ముఖ్యంగా హీరోయిన్స్‌కి సంబంధించిన ఫోటోలను అసభ్యకరంగా ఎడిట్ చేస్తున్నారు. ఇప్పటికే రష్మిక, కాజోల్, కత్రినాతో పాటు పలువురు హీరోయిన్లు మరో డీప్‌ఫేక్ బారినపడ్డారు. గతంలో రష్మికకు సంబంధించిన ఫేక్ వీడియో వైరల్ కావడంతో డీప్‌ఫేక్‌పై దేశవ్యాప్తంగా పెద్దఎత్తున వ్యతిరేకత వచ్చింది. అమితాబ్‌తో పాటు పలువురు సెలబ్రిటీలు దీనిపై సీరియస్ అయ్యారు. ఇలాంటివి చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అలాంటి ఫేక్ వీడియోలు క్రియేట్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. అయినా కూడా సెలబ్రెటీలకు సంబంధించిన ఫేక్ వీడియోలు వైరల్ అవుతూనే ఉన్నాయి. తాజాగా రష్మిక మరోసారి డీప్‌ఫేక్ బారిన పడింది. ఆమెకు సంబంధించిన ఓ ఫేక్ వీడియో ఇప్పుడు నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది. అందులో రష్మిక అసభ్యకరంగా డ్యాన్స్ చేస్తూ కనిపిస్తుంది. డ్యాన్స్ చేస్తున్న ఓ యువతి ముఖాన్ని ఎడిట్ చేసి రష్మిక ఫేస్‌ని యాడ్ చేశారు. ఈ వీడియోపై పలువురు వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఇలాంటి ఫేక్ వీడియోలు సృష్టించొద్దని రష్మిక మందన్న అభిమానులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇలాంటి వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రష్మిక ప్రస్తుతం ఓ లేడి ఓరియెంటెడ్ ఫిల్మ్‌తో పాటు పుష్ప 2లో నటిస్తోంది. అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.



# ఫ్లాప్ వేదనకు గురిచేసింది

రణ్‌బీర్ కపూర్ 'యానిమల్' చిత్రంలో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు బాలీవుడ్ నటి త్రిప్తి డిమ్రి. ఆమె నటించిన 'లైలా మజ్ను' సినిమా తన ఆలోచనలను ఏవిధంగా మార్చిందో తెలిపారు. "ఈ పరిశ్రమలోకి రాకముందు అద్దె ఇంట్లో ఉండేదాన్ని. 'లైలా మజ్ను' చిత్రంపై ఎన్నో అంచనాలు పెట్టుకున్నా. ఈ సినిమాతో అందరూ నన్ను నటిగా గుర్తుపడతారని భావించా. కానీ అలా జరగలేదు. ఆ సినిమా విజయం సాధించలేదు. దాంతో ఎంతో వేదనకు గురయ్యాను. అప్పుడు నేను చేసిన సినిమాలన్నీ ఆకట్టుకోలేకపోయాయి. ప్రతిభను మెరుగు పరచుకోవాలని నటనలో మెలుకువలు నేర్చుకున్నా. ఆ తర్వాత 'బుల్బుల్' కోసం ఆడిషన్ ఇచ్చాను. కొన్ని రోజులకు ఫోన్ చేశారు. అప్పుడు దర్శకురాలు అన్వితా దత్‌ను కలిశాను. 'మీరు ఎందుకని థియేటర్‌లో కాకుండా ఓటీటీలో విడుదలయ్యే సినిమాలు చేస్తున్నారు. ప్రేక్షకులు ఓటీటీ ఎక్కువగా చూస్తారని చేస్తున్నారా?' అని వారు నన్ను అడిగారు. నాకు కథ నచ్చి సినిమాలు చేస్తున్నా అని చెప్పాను. నా పాత్రకు ప్రాధాన్యత ఉంది అనుకున్న కథలను ఎంచుకుంటాను. కేవలం మనం సినిమాల్లో నటించగం కానీ అది విజయం సాధిస్తుందా? లేదా అన్నది ఊహించలేం" అని త్రిప్తి పేర్కొన్నారు. ప్రస్తుతం త్రిప్తి 'మేరే మెహబూబ్ మేరే సనమ్', 'విక్కీ కా వో వాలా వీడియో' సినిమాలు చేస్తున్నారు. విజయ్ దేవరకొండ– గౌతమ్ తిన్ననూరిల స్పై థ్రిల్లర్‌లో నటించనున్నట్లు తెలుస్తోంది. రవితేజ హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించనున్న చిత్రంలోనూ ఆమెను ఎంపిక చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.



# 'నాన్న లేరు.. అన్నయ్య లేరు'.. అంతా మీరే

కోలీవుడ్‌లో స్వయం కృషితో స్టార్‌గా ఎదిగిన నటుడు శివ కార్తికేయన్. ఒక టీవీ యాంకర్‌గా కెరియర్ ప్రారంభించిన ఆయన ఆ తర్వాత నటుడిగా పరిచయమై సపోర్టింగ్ పాత్రలు చేస్తూ ఆపై హీరోగా ఎదిగారు. ధనుశ్ కథానాయకుడిగా నటించిన మూడో చిత్రంలో శివ కార్తికేయన్ ఆయనకు ఫ్రెండ్‌గా నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత మనం కొత్తి పరవై చిత్రం ద్వారా హీరోగా అవతారం ఎత్తారు. అలా ఇప్పటికి 20 చిత్రాల్లో కథానాయకుడుగా నటించారు. ఇందులో పలు చిత్రాలు సూపర్ హిట్ కాగా అభిమానులు మెచ్చిన స్టార్‌గా ఎదిగారు. తాజాగా నటిస్తున్న 21వ చిత్రం అమరన్. నటి సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రాన్ని రాజ్ కమల్ ఫిలిం ఇంటర్నేషనల్ పతాకంపై రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో నిర్మిస్తున్నారు. ఈ చిత్ర నిర్మాణ కార్యక్రమాలు చివరి దశకు చేరుకున్నాయి. ఇందులో శివ కార్తికేయన్ సైనిక కమెండోగా నటిస్తున్నారు. ఈ పాత్ర కోసం చాలా కసరత్తులు చేశారు. చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్ర ఓటీటీ హక్కులను నెట్ ఫ్లిక్స్ సంస్థ రూ.60 కోట్లకు సొంతం చేసుకోవడం విశేషం. శివ కార్తికేయన్ నటించిన చిత్రాలన్నింటిలో అత్యధిక మొత్తానికి ఓటీటీ హక్కులు అమ్ముడుపోయిన చిత్రం ఇదే కానుంది. ఇంతకుముందే శివ కార్తికేయన్ నటించిన మావీరన్ చిత్రం ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ రూ.33 కోట్లు చెల్లించింది. దీంతో అమరన్ చిత్రంపై అభిమానుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. కాగా.. శివ కార్తికేయన్ ఆదివారం తన అభిమానులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ 'మీరు దేని గురించి ఆలోచించకండి. మీ కోసం నేనున్నాను. నాకు అంతా మీరే. జీవితాన్ని ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు చాలా సమస్యలను ఎదుర్కొంటున్నా. వాటి బాధ ఉంటుంది. కొన్ని మీకు తెలిసినా, చాలా విషయాలు తెలియదు. సమస్యలు చెప్పుకోవడానికి నాకు నాన్న లేరు.

# అలా చేయడం కష్టం

టాలీవుడ్‌లో ఝుమ్మంది నాదం సినిమాతో ప్రేక్షకులను అలరించిన ముద్దుగుమ్మ తాప్సీ. ఇటీవల తాను పెళ్లి చేసుకోబోతోందంటూ వార్తలొచ్చాయి. కానీ వాటిన్నింటిని కొట్టిపారేసింది. ఈ భామకు టాలీవుడ్‌లో అవకాశాలు తగ్గిపోవడంతో బాలీవుడ్‌కు మకాం మార్చింది. హిందీలో సినిమాలు చేస్తూ అలరిస్తోంది. అయితే ఏదైనా ముక్కుసూటిగా మాట్లాడే తాప్సీ తన పర్సనల్ విషయాలను మాత్రం సీక్రెట్‌గానే మెయింటెన్ చేస్తోంది. కానీ ఇండస్ట్రీలో జరిగే ఈవెంట్స్, పార్టీల్లో కూడా పెద్దగా కనిపించదు. ఇటీవల జామ్‌నగర్‌లో జరిగిన అనంత్ అంబానీ ప్రీ వెడ్డింగ్ వేడుకలకు సైతం హాజరు కాలేదు. మీరేందుకు పార్చీలకు వెళ్లరంటూ ఆమెను ప్రశ్నించగా ఆసక్తికర సమాధానాలిచ్చింది. రాత్రి 10 గంటల తర్వాత పార్టీలు చేసుకోవడం తనకు ఇష్టముండదని వెల్లడించింది. మాట్లాడుతూ..'పెద్ద స్టార్స్‌కి మెసేజ్‌లు పంపమని కొందరు చెప్పారు. అలా అయితేనే నన్ను పుట్టినరోజు వేడుకలకు ఆహ్వానిస్తారు. కానీ నేను అలా చేయలేను. ఎందుకంటే పొద్దున్నే నిద్ర లేస్తా. అందుకే త్వరగా పడుకోవాలి. నాకు సిగరెట్, మందు తాగే అలవాటు లేదు. పార్టీలకు వెళ్లి ఏం చేయాలో నాకు తెలియదు' అని అన్నారు. అంతే కాకుండా.. 'నాకు పరిచయం లేని వ్యక్తులతో పార్టీ చేసుకునే ఉద్దేశం లేదు. వారితో ఏమి మాట్లాడాలనేది నాకు తెలియదు. పార్టీలకు రాకపోతే ఏం పనికి రారని అర్థం కాదు. ఇలా పార్టీలు చేసుకుంటే బాలీవుడ్‌లో ముందుకెళ్లడం చాలా సులభం. అంతే కాకుండా రాత్రి 10 గంటల తర్వాత పార్టీ చేసుకోవడం నాకు భారంగా అనిపిస్తుంది.





# ప్రియుడిని పెళ్లాడనున్న కృతి కర్బందా..

మరికొద్ది గంటల్లో టాలీవుడ్ హీరోయిన్ పెళ్లి పీటలెక్కనుంది. తీన్‌మార్, ఒంగోలు గిత్త, బ్రూస్‌లీ సినిమాలతో మెప్పించిన కృతి కర్బందా తన ప్రియుడితో ఏడడుగులు వేయనుంది. ఇప్పటికే పెళ్లి తేదీని ప్రకటించిన భామ.. మంగళవారం మూడు ముళ్ల బంధంలోకి అడుగుపెట్టనుంది. రెండేళ్లుగా తన ప్రియుడు పుల్కిత్ సామ్రాట్‌తో డేటింగ్‌లో ఉన్న ముద్దుగుమ్మ వాలైంటైన్స్ డే సందర్భంగా పెళ్లి గురించి హింట్ ఇచ్చింది.వీరి గ్రాండ్ వెడ్డింగ్ హర్యానాలోని మానేసర్‌లో జరగనుంది. ఐటీసీ గ్రాండ్ భారత్‌లో వీరి వివాహానికి వేదికగా నిలవనుంది. వీరి ఇరువురి కుటుంబాలు ఢిల్లీకి చెందినవారు కావడంతో అనువుగా ఉండేందుకు మానేసర్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. కృతి, పుల్కిత్ జంటగా 'వీరే కి వెడ్డింగ్', 'తైష్', 'పాగల్పంటి' చిత్రాలలో కనిపించారు. కాగా.. పుల్కిత్‌కి గతంలోనే శ్వేతా రోహిరా అనే ?అమ్మాయితో వివాహమైంది. ఈ జంట 2015లోనే విడిపోయారు. కాగా.. బోణి సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన కృతి కర్బందా. ఆ తర్వాత అలా మొదలైంది, తీన్‌మార్, ఒంగోలు గిత్త, బ్రూస్‌లీ సినిమాలతో మెప్పించింది. అంతే కాకుండా బాలీవుడ్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉన్న ముద్దుగుమ్మ చివరిసారిగా 14 ఫేరే చిత్రంలో కనిపించింది. తాజాగా కృతి నటించిన రిస్కీ రోమియో చిత్రం మే నెలలో విడుదల కానుంది.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com